News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :270 | ఖమ్మం | సోమవారం నవంబర్ 10, 2025 | CK NEWS | పేజీలు : 08


Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కేటీఆర్ దశ బాగా లేదు...

## కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం లేదు

- కేటీఆర్ జీవితంలో అధికారం అనే రేఖ లేదు... శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోంది
- పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని విమర్శలు
- హైదరాబాదులో మీట్ ది ప్రెస్ కార్యక్రమం
- జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానాలు

వివరాలు 2లో..




"తెలంగాణ ఏర్పడ్డాక జరిగిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే 1.15 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలున్నాయని చెప్పిన అప్పటి సీఎం కేసీఆర్... పదేళ్లలో ఖాళీలను ఎందుకు భర్తీ చేయలేదు? సాగునీటి ప్రాజెక్టుల కోసం కాంట్రాక్టర్లకు రూ.1.86 లక్షల కోట్లు చెల్లించారు. కానీ, ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. రూ.లక్షల కోట్లు ఎక్కడికి వెళ్లాయి? రూ.1.02 లక్షల కోట్ల బిల్లులు చెల్లించిన కాళేశ్వరం... మూడేళ్లలో కూలేశ్వరం అయిపోయింది. దాంతో ఒక్క ఎకరాకైనా అదనంగా నీళ్లిచ్చారా? కేసీఆర్ అధికారంలో ఉండగా.. ఏడాదికి రూ.2 లక్షల కోట్ల చొప్పున రూ.20 లక్షల కోట్ల బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. అయినా ఒక్క నూతన విద్యాసంస్థ అయినా తీసుకొచ్చారా? యూనివర్సిటీలకు వీసీలనైనా నియమించారా? వాళ్లు నిర్మించిన సచివాలయం, కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్‌లతో ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా? 500 ఏకోపాధ్యాయ పాఠశాలలను మూసివేశారు. పేదలకు విద్యను, రైతులకు వ్యవసాయాన్ని, మహిళలకు రాజ్యాధికారాన్ని దూరం చేశారు. ఐదేళ్లపాటు మంత్రివర్గంలో మహిళలకు స్థానమే ఇవ్వలేదు. మొత్తంగా.. తెలంగాణ ఉద్యమం, ప్రత్యేక రాష్ట్ర సాధన ఆత్మనే కేసీఆర్ చంపేశారు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని ఓ హోటల్‌లో ఆదివారం నిర్వహించిన 'మీట్ ద ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

**అభివృద్ధికి చిరునామా... కాంగ్రెస్**

"కాంగ్రెస్ అంటేనే అభివృద్ధికి చిరునామా. 2004 నుంచి 2014 వరకూ కేంద్రంలో మన్మోహన్‌సింగ్ సారథ్యంలో మా పార్టీ అధికారంలో ఉంది. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రమాణ స్వీకారం

- 1.15 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలున్నాయని చెప్పి... పదేళ్లలో ఎందుకు భర్తీ చేయలేదు?
- కాంట్రాక్టర్లకు రూ.1.86 లక్షల కోట్లు చెల్లించారు... ఒక్క సాగునీటి ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు
- రూ.లక్ష కోట్ల కాళేశ్వరం... మూడేళ్లలో కూలేశ్వరమైంది
- రూ.8.11 లక్షల కోట్ల అప్పుతో మాకు అప్పగించారు
- 'మీట్ ద ప్రెస్'లో భారత రాష్ట్ర సమితి అధినేతపై సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం
- హైదరాబాద్ అభివృద్ధికి కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని విమర్శ
- జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లు విజ్ఞతతో నిర్ణయం తీసుకోవాలని పిలుపు



# జూబ్లీహిల్స్ లో ముగిసిన ప్రచారం

## రేపు పోలింగ్

- నవంబరు 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్
- బరిలో 58 మంది అభ్యర్థులు
- ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య పోటీ
- నవంబరు 14న ఓట్ల లెక్కింపు

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారానికి నేటితో తెరపడింది. గత కొన్ని రోజులుగా హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం ఆదివారం సాయంత్రంతో ముగిసింది. (నవంబరు 11, మంగళవారం) పోలింగ్ జరగనుండగా, ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉప ఎన్నికలో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య ముక్కోణపు పోటీ నెలకొంది. బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. వీరితో పాటు మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధాన పార్టీల నేతలంతా చివరి రోజు వరకు విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఓటర్లను ప్రసన్నం

వివరాలు 2లో..



# బీహార్‌లో పోల్ స్లిప్స్ రోడ్డు పై పారవేత

## ఎన్నికల అధికారి సస్పెన్షన్

పాట్నా, నవంబర్ 09: బీహార్ తొలిదశ ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో పోల్ స్లిప్స్ ను రోడ్డు పై పడేశారు. దీంతో ప్రతిపక్ష పార్టీలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. దీంతో ఒక అధికారిని సస్పెండ్ చేశారు. బీహార్ లోని సమస్తిపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ నెల 6 న ఆ రాష్ట్రంలో తొలి విడత అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. సరై రంజన్ అసెంబ్లీ నియోజకవర్గం లోని కెఎస్ఆర్ కాలేజీ సమీపం లోని రోడ్డు వద్ద పెద్ద సంఖ్యలో వివిపిఎటి స్లిప్పులు పడేశారు. ఈ వీడియో క్లిప్ ను ఆర్‌జెడి షేర్ చేసింది. ఈ స్లిప్పు లను ఎవరు, ఎప్పుడు, ఎవరి ఆదేశాల మేరకు పడేశారు? అని ప్రశ్నించింది. ప్రజాస్వామ్య దోపిడీ దారులు ఈ చర్యకు పాల్పడ్డారని, ఇసి సమాధానం చెప్పాలని నిలదీసింది. ఈ సంఘటన పై ఇసి స్పందించింది. పోలింగ్‌కు ముందు ఎలక్ట్రానిక్




ఓటింగ్ యంత్రాలను (ఇవిఎం) పరీక్షించేటప్పుడు మాక్ పోలింగ్ కోసం వినియోగించిన స్లిప్స్ అని తెలిపింది. సమస్తిపూర్ జిల్లా మేజిస్ట్రేట్ సంఘటనా స్థలాన్ని సందర్శించి

వివరాలు 2లో..



# 5 రాష్ట్రాల్లో తెలంగాణ సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్...

## రూ.95 కోట్లు మోసం చేసిన 81 మంది అరెస్ట్

- ఏపీ సహా పలు రాష్ట్రాల్లో 81 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్
- దేశవ్యాప్తంగా 754 కేసుల్లో నిందితులుగా గుర్తింపు
- మొత్తం రూ.95 కోట్ల మేర మోసాలకు పాల్పడిన ముఠా
- నిందితుల ఖాతాల్లోని కోట్లాది రూపాయలు ఫ్రీజ్
- డబ్బును బాధితులకు తిరిగి అందజేస్తామన్న పోలీసులు

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో దేశవ్యా ప్తంగా సంచలనం సృష్టించిన భారీ ఆపరేషన్‌ను విజయవం తంగా పూర్తి చేసింది. ఐదు రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి, రూ.95 కోట్ల మేర మోసాలకు పాల్పడిన 81 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసింది. వీరిపై దేశవ్యాప్తంగా 754 కేసులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణ పోలీసుల కథనం ప్రకారం, సైబర్ నేరగాళ్ల కదలికలపై నిఘా పెట్టిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో... ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో మొత్తం 81 మందిని అదుపులోకి తీసుకుంది. అరెస్టయిన వారిలో 17 మంది ఏజెంట్లు, ఏడుగురు మహిళలు, 58 మంది మ్యూల్ ఖాతాదారులు ఉన్నారు.

నిందితుల నుంచి 84 సెల్‌ఫోన్లు, 101 సిమ్ కార్డులు, 89 బ్యాంకు పాస్‌బుక్‌లు, చెక్‌బుక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా సభ్యుల బ్యాంకు ఖాతాల్లో ఉన్న కోట్లాది రూపాయల

నగదును సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఫ్రీజ్ చేశారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఈ మొత్తాన్ని బాధితులకు తిరిగి అందజేయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ అరెస్టులతో దేశంలోని అనేక సైబర్ నేరాలకు అడ్డుకట్ట పడినట్లయిందని అధికారులు తెలిపారు.

# మరో ఉగ్రకుట్ర భగ్నం

## గుజరాత్ లో ముగ్గురు ఉగ్రవాద అనుమానితుల అరెస్ట్



గుజరాత్, నవంబర్ 09: దేశంలో మరో ఉగ్రకుట్ర భగ్నమైంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతూ అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను గుజరాత్ కు చెందిన ఉగ్రవాద వ్యతిరేక టీమ్(ఏటీఎస్) అరెస్ట్ చేసింది. దేశంలో మరోసారి

వివరాలు 2లో..




# ప్రతి అమెరికన్‌కు 2వేల డాలర్లు..

## ట్రంప్ సంచలన ప్రకటన

- అమెరికన్లకు డొనాల్డ్ ట్రంప్ భారీ హామీ
- టారిఫ్ పన్నుల ఆదాయం నుంచి నగదు పంపిణీ చేస్తామన్న అధ్యక్షుడు
- ప్రతి పౌరుడికి కనీసం 2వేల డాలర్లు ఇస్తామని ప్రకటన
- సంపన్నులకు ఈ పథకం వర్తించదని స్పష్టీకరణ
- టారిఫ్ విధానాన్ని విమర్శించేవాళ్లు మూర్ఖులంటూ విమర్శ

# ఆహార సాయం నిలిపివేతకు అనుమతి

- అమెరికా సుప్రీంకోర్టు రూలింగ్
- ఆందోళనలో లక్షలాది పేదలు, అల్పాదాయ వర్గాలు



వాషింగ్టన్ : నవంబర్ నెలకు అమెరికా లోని పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలకు అందజేయాల్సిన నాలుగు బిలియన్ డాలర్ల ఆహార సాయాన్ని తాత్కాలికంగా నిలిపివేసేందుకు ట్రంప్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు అనుమతించింది. దీంతో దేశంలోని 4.2 కోట్ల మంది పేదలు,

వివరాలు 2లో..

# తెలంగాణలో చలి పంజాకు.... గజగజ వణుకుతున్న జనం

## నేటి నుంచి మూడు రోజులపాటు సాధారణం కన్నా 3 డిగ్రీల తగ్గుదల



రాష్ట్రంలో ఇప్పటికే చలి గజగజలాడిస్తుండగా.. సోమ, మంగళ, బుధవారాల్లో ఈ తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ వరకు తక్కువగా

వివరాలు 2లో..

# కేటీఆర్ దశ బాగా లేదు...

- మొదటి పేజి తరువాయి

చేసిన తర్వాత.. రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా, వారిపై పెట్టిన క్రిమినల్ కేసుల ఎత్తివేత, రైతుల బకాయిల రద్దుపై మొదటి సంతకం చేశారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారు. మన్మోహన్ ప్రభుత్వం రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసింది. పంటలకు గిట్టుబాటు ధర కల్పించింది. హైదరాబాద్‌కు ఉపాధి కోసం వస్తున్న ప్రజల అవసరాల కోసం... ప్రధానంగా తాగునీటి అవసరాలు తీవ్రమైనప్పుడు.. ఆనాటి సీఎం చంద్రబాబుపై ప్రతిపక్ష నేతగా ఉన్న పీజేఆర్ అసెంబ్లీలో అలుపెరుగని పోరాటం చేశారు. నాగార్జునసాగర్ నుంచి కృష్ణా జలాలను హైదరాబాద్‌కు తరలించడానికి కృషి చేశారు. జంట నగరాలకు నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు ఆనాటి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడంతో విప్రో, ఇన్ఫోసిస్, గూగుల్ వంటి దిగ్గజ ఐటీ సంస్థలు హైదరాబాద్‌కు తరలివచ్చాయి. దేశం ఉత్పత్తి చేస్తున్న బల్క్ డ్రగ్స్‌లో 40% హైదరాబాద్ నుంచే వస్తున్నాయి.

నేదురుమల్లి జనార్దనరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు పునాదిరాయి వేసిన హైటెక్ సిటీ, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కొనసాగించిన ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైలు, కృష్ణా, గోదావరి తాగునీటి జలాలు, ఐఎస్‌బీ, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం, ఐఐఐటీ వంటి విద్యాసంస్థలు హైదరాబాద్ అభివృద్ధికి దోహదపడ్డాయి. ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇళ్లు, దళితులు, గిరిజనులకు ఎసైన్డ్ భూముల పంపిణీ వంటివి కాంగ్రెస్ ప్రభుత్వమే అమలు చేసింది. ఆదాయాన్ని, ఉద్యోగాలను, పరోక్ష ఉపాధిని అందించే ప్రణాళికలను మేం తీసుకొచ్చాం. మేం సంపాదించిందంతా ఖర్చు పెట్టి విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి మోదీ, కేసీఆర్ ప్రయత్నించారు. హైదరాబాద్‌కు ఐటీఐఆర్ కారిడార్ మేమిచ్చాం. దాంతో కొన్ని లక్షల ఉద్యోగాలు వచ్చేవి. మోదీ, కేసీఆర్ కలిసి దాన్ని రద్దుచేశారు. కేవలం రూ.7,500 కోట్లకు 160 కి.మీ. ఓఆర్ఆర్‌ను కేసీఆర్ అమ్మేశారు.

**భారత రాష్ట్ర సమితి హయాంలో నిర్మాణాల్లో అవినీతి**

భారత రాష్ట్ర సమితి హయాంలో రూ.60 కోట్లతో నిర్మాణం మొదలుపెట్టి రూ.250 కోట్లకు వ్యయం పెంచి, అవినీతికి పాల్పడిన అమరవీరుల స్తూపం నెర్రెలు బారింది. అంబేడ్కర్ విగ్రహ నిర్మాణంలో రూ.200 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. రూ.400 కోట్లతో సచివాలయం నిర్మాణాన్ని మొదలుపెట్టి రూ.2 వేల కోట్లు ఖర్చుపెట్టారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌ని రూ.300–400 కోట్లతో ప్రారంభించగా... నిర్మాణ వ్యయం రూ.1,200–1,300 కోట్లకు పెరిగిపోయింది. ప్రగతిభవన్‌కు గద్దర్ వెళ్తే.. ఎర్రటి ఎండలో బయట నిలబెట్టారు. సామాన్యులకు ప్రవేశం లేకుండా నిషేధాజ్ఞలు విధించారు. వందేళ్లు పూర్తి చేసుకున్న ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకోలేదు. అల్వాల్, ఎల్బీనగర్, సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రులు సహా వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాన్ని అర్ధాంతరంగా వదిలేశారు. ఎవరి ప్రయోజనం కోసం... ఎవరిపై నిఘా పెట్టడానికి... అత్యంత వేగంగా సచివాలయం, ప్రగతిభవన్ నిర్మాణాలు పూర్తిచేశారు? రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్, రూ.69 వేల కోట్ల అప్పుతో మేం 2014లో కేసీఆర్‌కు తెలంగాణను అప్పజెప్పాం. రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించి... 2023 డిసెంబరులో రూ.8.11 లక్షల కోట్ల అప్పుతో.. జీతభత్యాలూ ఇవ్వలేని ఆర్థిక దుస్థితిలో మాకు అప్పజెప్పారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణం రూ.2,000 కోట్లతో పూర్తయ్యేది. దాన్ని కేసీఆర్ పక్కనబెట్టారు. మేం పూర్తి చేయడానికి ప్రయత్నిస్తే శాపనార్థాలు పెడుతున్నారు. ప్రమాదంలో కార్మికులు మరణిస్తే ఎవరైనా ఆనందపడతారా? ఇదేం విషసంస్కృతి? పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జూబ్లీహిల్స్‌లోని మురికివాడలను ఎందుకు బాగుచేయలేదు? అప్పట్లో పురపాలక మంత్రిగా ఉన్న కేటీఆర్ అందుకు బాధ్యులు కాదా?

**అభివృద్ధి పనులు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు అడగడం లేదు**

ఎవరిది అగ్రికల్చర్? ఎవరిది డ్రగ్స్ కల్చర్? ఇవ్వాళ గల్లీగల్లీలో గంజాయి, డ్రగ్స్‌కు కారణమెవరు? ఎవరిది పబ్ కల్చర్? ఎవరిది సామాన్యులతో కలిసిపోయే కల్చర్? ఎవరు సినీ కార్మికులతో కలిసి కూర్చొని మాట్లాడుతున్నారో పోల్చిచూడండి. జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞతతో నిర్ణయం తీసుకోవాలి. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిచాక... 30 ఏళ్లపాటు పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్–శామీర్‌పేట ఎలివేటెడ్ కారిడార్‌కు, మేడ్చల్ ఎలివేటెడ్ కారిడార్‌కు డిఫెన్స్ భూములను సాధించి... రూ.5 వేల కోట్ల పనులు ప్రారంభించుకున్నాం. పాతబస్తీలో ఎమ్మెల్యేలు సహకరిస్తే... గౌలిగూడ నుంచి చాంద్రాయణగుట్టకు మెట్రో విస్తరణ పనులు ప్రారంభించాం. మీరా ఆలం వద్ద రూ.500 కోట్లతో తీగల వంతెన పనులు ప్రారంభమయ్యాయి. ఎక్కడెక్కడ ప్రజాప్రతినిధులు మా దృష్టికి తీసుకొస్తున్నారో... అక్కడ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు ఒక్కసారి కూడా అభివృద్ధి పనులు కావాలని అడగడం లేదు. జనజీవన స్రవంతిలోకి రావాలని మావోయిస్టు మిత్రులను కోరాను. వారి ఆలోచనల ప్రకారం.. పేదలకు పరిపాలన అందిస్తామని చెప్పా.

**ఏకగ్రీవ సంప్రదాయాన్ని తుంగలో తొక్కిందే కేసీఆర్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి సెంటిమెంట్‌ను వాడుతోంది. పీజేఆర్ చనిపోయినప్పుడు.. అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఏకగ్రీవానికి సహకరించారు. కేసీఆర్ మాత్రం అభ్యర్థిని నిలిపారు. ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్యేగా ఉన్న రాంరెడ్డి వెంకట్‌రెడ్డి చనిపోతే.. ఆయన సతీమణిపై పోటీపెట్టి ఓడించారు. ఏకగ్రీవ సంప్రదాయాన్ని తుంగలో తొక్కిందే కేసీఆర్. హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. పదేళ్లపాటు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. ప్రణాళికలు రచించుకొని అభివృద్ధి చేసుకుందాం. కొన్నింటికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వాల్సి ఉంది. మూసీ రివర్ ఫ్రంట్‌లో నైట్ ఎకానమీని అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. ఎమ్మార్ ప్రాపర్టీస్ సమస్యను పరిష్కరించుకోవడంపైనా దృష్టి పెట్టాం. 2026 మార్చి 31లోగా ఆర్థిక అంశాలపై పారదర్శక డాక్యుమెంట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చిస్తాం.

**నాది కార్యకర్త మనస్తత్వం**

నేను మొదట కాంగ్రెస్ కార్యకర్తను. నాది నాయకుడి మనస్తత్వం కాదు... కార్యకర్త మనస్తత్వం. పార్టీ ఎన్నికలో నిలబడితే... ఇంట్లో కూర్చోను. స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి... సమస్యలను తెలుసుకుంటాను. ప్రజల స్పందనను గమనిస్తాను. జూబ్లీహిల్స్‌లో రూ.300 కోట్ల పనులు జరుగుతున్నాయి. కొత్త రేషన్‌కార్డులిచ్చాం. 4 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పా. సినీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందిస్తున్న పోలీస్ స్కూల్‌లో సహేతుకమైన ఫీజుతో కొంత శాతం కోటా సీట్లను జర్నలిస్టుల పిల్లలకు కేటాయించేలా చర్యలు తీసుకుంటాం. చేసిన అభివృద్ధిని చెప్పుకోవడంలో కొంత వెనుకబడ్డాం. జూబ్లీహిల్స్ ఫలితం వంద శాతం మా వైపే ఉంటుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వరికుప్పల రమేశ్ తదితరులు పాల్గొనగా.. సీనియర్ జర్నలిస్ట్ రవికాంత్‌రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు.

**మేం వచ్చాక చేసిన పనులివీ...**

'2023 డిసెంబరు 7న మేం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించా. ఇప్పటివరకు ఆడబిడ్డలకు రూ.7,100 కోట్ల లబ్ధి చేకూరింది. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాలబాటలో పయనిస్తోంది.

ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచా. ముఖ్యమంత్రి సహాయనిధి, ఆరోగ్యశ్రీ నుంచి దాదాపుగా రూ.3,500–4,000 కోట్లను ప్రభుత్వం ఖర్చుపెట్టింది.

రూ.3 వేల కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి పనులను ప్రారంభించాం. టిమ్స్, వరంగల్ ఆసుపత్రులను కొలిక్కితెస్తున్నాం. 2026 జూన్ 2 నాటికి పూర్తి చేస్తాం.

హైకోర్టు భవనానికి 100 ఎకరాల భూమి కేటాయించాం. రూ.3 వేల కోట్లతో దేశానికే ఆదర్శంగా ఉండేలా నిర్మిస్తున్నాం.

ఆనాడు రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం ఇస్తే.. బర్రెలకు దాణాగా పెడుతుండేవారు. ఇప్పుడు సన్నబియ్యం ఇస్తుండటంతో.. 3.10 కోట్ల మంది మూడుపూటలా కడుపు నిండా తింటున్నారు.

కొత్తగా రేషన్‌కార్డులు ఇచ్చాం. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నాం.

25 లక్షల రైతుల కుటుంబాలకు రూ.21 వేల కోట్లు చెల్లించి రుణమాఫీ చేశా.

కేవలం 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేసి.. రైతు భరోసాను అమలు చేశా.

కేసీఆర్ ప్రారంభించిన ఏ ఒక్క పథకాన్నీ రద్దు చేయలేదు. షాదీ ముబారక్, కల్యాణలక్ష్మిలను కొనసాగించా.

కాళేశ్వరం లేకుండానే దేశంలోనే అత్యధికంగా 2.85 కోట్ల టన్నుల ధాన్యం తెలంగాణలో పండింది.

ఎస్సీ వర్గీకరణను దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలో అమలు చేశా.

రాష్ట్రంలో కులగణన చేసి.. జనగణనలో భాగంగా చేసేలా కేంద్రంపై ఒత్తిడి పెంచాం.

రాష్ట్ర గీతాన్ని, పేదలకు రూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని అందించా.

స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను, పోలీస్ స్కూల్‌ను ప్రత్యేకంగా తీసుకొచ్చా.

హైదరాబాద్‌కు 20 టీఎంసీల గోదావరి జలాలను తీసుకురావడానికి పనులు వేగంగా జరుగుతున్నాయి.

జీసీసీలు, డేటా సెంటర్ల హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దాం. భారత్‌లో స్థాపించిన ఫార్చ్యూన్ 500 జాబితాలోని జీసీసీల్లో 70 శాతం హైదరాబాద్‌కు తరలివచ్చాయి. ప్రపంచ దిగ్గజ సంస్థ 'ఎలీ లిల్లీ' హైదరాబాద్‌లో బిలియన్ డాలర్ల పెట్టుబడికి ముందుకొచ్చింది.

ఒక్క ఏడాదిలోనే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలిచ్చా.

హ్యామ్ పథకం కింద రూ.20 వేల కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నాం.

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ సంస్థలను అక్కడికి తీసుకొస్తున్నాం.

రీజనల్ రింగ్ రోడ్డును సాధించాం. రేడియల్ రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం' అని సీఎం వెల్లడించారు.

**కిషన్‌రెడ్డీ.. మీ ప్రతాపం మోదీపై చూపించండి**

'గుజరాత్‌లో సబర్మతీ, ఉత్తర్‌ప్రదేశ్‌లో గంగ, దిల్లీలో యమునా నదులను ప్రక్షాళన చేసుకోవచ్చు గానీ.. మూసీ ప్రక్షాళనకు మాత్రం కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారు. ఇటీవల మూసీకి వరదలు వచ్చినప్పుడు ఆయన అక్కడికి ఎందుకు వెళ్లలేదు? ఎందుకు నిద్రపోలేదు? భాజపా పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి జరగాలి... తెలంగాణలో మాత్రం జరగకూడదన్నదే కిషన్‌రెడ్డి ప్రణాళిక. ఇక్కడికొచ్చే పెట్టుబడిదారులను బెదిరించి.. గుజరాత్‌కు తరలించుకుపోవాలన్న కుట్ర. రాష్ట్రానికి తీరని అన్యాయం ప్రధాని కార్యాలయం నుంచే జరుగుతోంటే.. కిషన్‌రెడ్డి ఒక్క మాట మాట్లాడకుండా.. నామీద ఒంటికాలిపై లేస్తున్నారు? నాపై కాదు.. ప్రధానిపై మీ ప్రతాపం చూపించండి. లేదంటే ఆయనను బతిమలాడి... రాష్ట్రానికి ప్రాజెక్టులు తీసుకురండి. కేటీఆర్ సోపతితో కిషన్‌రెడ్డి పక్కదోవ పడుతున్నారు.కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సీబీఐకి అప్పగించి మూణ్నెళ్లు గడిచినా ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఫార్ములా–ఈ రేస్ కేసులో కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోలేం. భారత రాష్ట్ర సమితిపై విరుచుకుపడే ధర్మపురి అర్వింద్, విశ్వేశ్వర్‌రెడ్డిలను ఎందుకు జూబ్లీహిల్స్‌లో ప్రచారానికి పిలవలేదు? బండి సంజయ్‌ను ఎందుకు ఆలస్యంగా పిలిచారు? భాజపా పాలిత రాష్ట్రాల సీఎంలను ఎందుకు ప్రచారానికి పిలవడం లేదు? లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను భారత రాష్ట్ర సమితి గెలిపించింది. కృతజ్ఞతాభావంతో జూబ్లీహిల్స్‌లో భారత రాష్ట్ర సమితిని గెలిపించడానికి కిషన్‌రెడ్డి కృషి చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపాల విలీనం గురించి కేసీఆర్ కుమార్తే మాట్లాడుతున్నారు' అని సీఎం తెలిపారు.

# తెలంగాణలో చలి పంజాకు.... గజగజ వణుకుతున్న జనం

- మొదటి పేజి తరువాయి

నమోదుకానున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఈ ఏడాది అధిక వర్షాలు కురవడంతోపాటు ప్రస్తుతం ఉత్తర, ఈశాన్య ప్రాంతాల నుంచి దిగువ స్థాయి గాలులు రాష్ట్రం వైపు వీస్తుండటం చలి తీవ్రత పెరుగుదలకు దోహదం చేస్తున్నట్లు వివరించింది. కొన్నిరోజులుగా రాష్ట్రంలో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా తగ్గుతూ వస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం వేకువజాము వరకు చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తగ్గాయి. పటాన్‌చెరులో 16.8 డిగ్రీల సాధారణ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకావాల్సి ఉండగా 3.6 డిగ్రీలు తగ్గి 13.2 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఆదిలాబాద్‌లో 1.5 డిగ్రీలు తగ్గి 14.2, మెదక్‌లో 3.5 డిగ్రీలు తగ్గి 14.1, హయత్‌నగర్‌లో 1.2 డిగ్రీలు తగ్గి 15.6, హనుమకొండలో 4.2 డిగ్రీలు తగ్గి 16, హైదరాబాద్‌లో 1.6 డిగ్రీలు తగ్గి 16.9 డిగ్రీల సెల్సియస్ రికార్డయ్యింది. దీనికితోడు పగటిపూట ఉష్ణోగ్రతలు కూడా తగ్గాయి. ఆదివారం రామగుండంలో సాధారణం కన్నా 3 డిగ్రీలు తగ్గి 29 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత కనిపించింది. నిజామాబాద్‌లో 1.7 డిగ్రీలు తగ్గి 30.2, హైదరాబాద్‌లో 1.3 డిగ్రీలు తగ్గి 29.2 డిగ్రీల సెల్సియస్ నమోదైంది.

# ప్రతి అమెరికన్‌కు 2వేల డాలర్లు..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దూకుడైన టారిఫ్ విధానాన్ని సమర్థించుకుంటూ సంచలన ప్రకటన చేశారు. తన ప్రభుత్వం టారిఫ్ పన్నుల ద్వారా వసూలు చేస్తున్న ఆదాయం నుంచి త్వరలోనే ప్రతి అమెరికన్‌కు కనీసం 2వేల డాలర్ల చొప్పున పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, అధిక ఆదాయం ఉన్న సంపన్నులకు ఈ పథకం వర్తించదని ఆయన స్పష్టం చేశారు.ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ ప్రకటన చేశారు. తన టారిఫ్ విధానాన్ని విమర్శిస్తున్న వారిపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "టారిఫ్‌లను వ్యతిరేకించేవాళ్లు మూరు?లు!" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. తన హయాంలోనే అమెరికా ప్రపంచంలోనే అత్యంత సంపన్న, గౌరవనీయమైన దేశంగా మారిందని, ద్రవ్యోల్బణం దాదాపు లేదని, స్టాక్ మార్కెట్ రికార్డు స్థాయిలో ఉందని ఆయన చెప్పుకొచ్చారు.

టారిఫ్ పన్నుల ద్వారా దేశానికి ట్రిలియన్ల కొద్దీ డాలర్ల ఆదాయం వస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిధులతో 37 ట్రిలియన్ డాలర్ల జాతీయ రుణాన్ని తగ్గించడం ప్రారంభిస్తామని తెలిపారు. అదే సమయంలో ప్రజలకు డివిడెండ్ రూపంలో ఈ నగదును అందిస్తామని వివరించారు.అయితే, ఈ 2వేల డాలర్ల డివిడెండ్‌ను ప్రజలకు ఎలా పంపిణీ చేస్తారు? ఎప్పటి నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుంది? వంటి వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. గత ఆగస్టులో అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ.. టారిఫ్ ఆదాయాన్ని ప్రధానంగా 38.12 ట్రిలియన్ డాలర్ల జాతీయ రుణాన్ని చెల్లించేందుకే వినియోగిస్తామని చెప్పిన విషయం తెలిసిందే.మరోవైపు దాదాపు అన్ని ప్రధాన వాణిజ్య భాగస్వామ్య

దేశాల నుంచి దిగుమతులపై భారీ టారిఫ్‌లను విధించడం ద్వారా ట్రంప్ తన కార్యనిర్వాహక అధికారాలను అతిక్రమించారనే ఆరోపణలపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న తరుణంలో ఈ ప్రకటన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈ న్యాయపరమైన సవాళ్లను ట్రంప్ తోసిపుచ్చారు. టారిఫ్‌లే తన బలమైన ఆర్థిక ఆయుధమని, ఈ విధానం అమెరికాను మరింత బలంగా, సంపన్నంగా, స్వతంత్రంగా మార్చిందని ఆయన పునరుద్ఘాటించారు.

# ఆహార సాయం నిలిపివేతకు అనుమతి

మొదటి పేజీ తరువాయి

అల్పాదాయ వర్గాల ప్రజలు తీవ్ర ఆందోళనలో పడిపోయారు. మున్నెన్నడూ లేని విధంగా ప్రభుత్వ షట్ డౌన్ సుదీర్ఘకాలం పాటు కొనసాగుతుండడంతో తమకు అందాల్సిన ప్రయోజనాల పై వారు అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతున్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెతాంజీ జాక్సన్ శుక్రవారం అడ్మినిస్ట్రేటివ్ స్టే జారీ చేస్తూ సప్లిమెంటల్ న్యూ ట్రిషన్ అసిస్టెన్స్ ప్రోగ్రాం (స్నాప్)కు పాక్షికంగా మాత్రమే నిధులు సమకూర్చేందుకు అనుమతించాలన్న ట్రంప్ ప్రభుత్వ అభ్యర్థనను పరిశీలించడానికి దిగువ కోర్టుకు మరింత సమయం ఇచ్చారు.

ఫెడరల్ దారిద్ర్య రేఖ కంటే 130 శాతం కంటే తక్కువ ఆదాయం కలిగిన అమెరికన్లకు స్నాప్ కార్యక్రమం (ఫుడ్ స్టాంపులు) మద్దతు ఇస్తోంది. 2026 ఆర్థిక సంవత్సరంలో ఈ కార్యక్రమం కింద గరిష్టంగా నెలకు 298 డాలర్లు (ఒక్కరికి), ఇద్దరు సభ్యులున్న కుటుంబానికి 546 డాలర్లు అందజేస్తున్నారు. ప్రభుత్వ షట్ డౌన్ కారణంగా ఈ సాయం నిలిచిపోయే ప్రమాదం ఏర్పడడంతో రోఢ్ దీవి లోని ఫెడరల్ జడ్జి ఒకరు ఇటీవల ట్రంప్ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేస్తూ నిధుల విడుదలలో కోత విధించకుండా లబ్ధిదారులకు పూర్తి మొత్తాన్ని అందజేయాలని ఆదేశించారు. దీని పై సుప్రీం కోర్టు జడ్జి తాజాగా స్టే ఉత్తర్వులు జారీ చేశారు. దిగువ కోర్టు ఆదేశాలను కొట్టివేయాలా లేదా అనే విషయం పై బోస్టన్ లోని ఒకటవ యూఎస్ సర్క్యూట్ అప్పీళ్ల కోర్టు రూలింగ్ ఇచ్చిన తర్వాత రెండు రోజుల పాటు ఈ స్టే ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఆరు దశాబ్దాల నుంచి అమలులో ఉన్న స్నాప్ పథకం ప్రభుత్వ షట్ డౌన్ కారణంగా తొలిసారిగా ఈ నెల ప్రారంభం నుంచే నిలిచిపోయింది. దీంతో పేదలు, అల్పాదాయ వర్గాల వారు కుటుంబ బడ్జెట్ నిర్వహణ పై కసరత్తులు చేస్తున్నారు. కొందరు అత్యవసర ఖర్చులను కూడా తగ్గించుకుంటున్నారు.

# బీహార్‌లో పోల్ స్లిప్స్ రోడ్డు పై పారవేత

మొదటి పేజీ తరువాయి

విచారణ జరిపినట్లు పేర్కొంది. నిర్లక్ష్యం వహించిన సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఎఆర్‌వో)ను సస్పెండ్ చేసినట్లు వివరించింది. ఈ సంఘటన పై కేసు కూడా నమోదైనట్లు ఇసి వెల్లడించింది.

స్ట్రాంగ్ రూమ్‌లకు భద్రత కల్పించండి : ఆర్‌జెడి: ఇవిఎంలు ఉంచే స్ట్రాంగ్ రూమ్‌లకు భద్రతను పెంచాలని ఆర్‌జెడి ఎంపి మనోజ్ కె ఝా కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కు ఆయన లేఖ రాశారు.

## మరో ఉగ్రకుట్ర భగ్నం

మొదటి పేజీ తరువాయి

ఉగ్రకుట్రను భగ్నం చేసింది గుజరాత్ యాంటీ టెర్రరిజమ్ స్క్వాడ్. సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ వివిధ ప్రాంతాలలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసింది. గుజరాత్ ఏటీఎస్ గతం లోనూ అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో సంబంధమున్న అనేక ఉగ్రవాద మాడ్యూళ్లను ఛేదించింది. తాజా అరెస్ట్ కూడా ఉగ్రవాద ఏరివేతలో ఓ పెద్ద విజయమని భావించింది. అదుపు లోకి తీసుకున్నవారి పై ఏడాది కాలంగా అధికార బృందాలు నిఘావేసి ఉంచినట్టు ఏటీఎస్ వెల్లడించింది. వారికి ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐఎస్ తో సంబంధముందని పేర్కొంది. నిందితులు దేశంలో ఏదో పెద్ద ఉగ్ర కుట్రకే పన్నాగం పన్నినట్లు చెప్పిన ఏటీఎస్. అందు కోసం వారు ఇటీవల ఆయుధాల మార్పిడి కోసం గుజరాత్ లో సంచరించినట్టు తెలిపింది. ముగ్గురిలో ఇద్దరు పశ్చిమ ఉత్తర్ ప్రదేశ్(యుపి)కు చెందిన వారు కాగా, మరొకరు హైదరాబాద్ వాసిగా ఏటీఎస్ గుర్తించింది. ఈ ముగ్గురూ ఉగ్రవాదం పై ప్రత్యేక శిక్షణ పొందారని, వారి వయసు సుమారు 30 నుంచి 35 ఏళ్ల మధ్య ఉంటుందని తేల్చింది. వీరంతా రెండు వేర్వేరు సంస్థల ఉగ్ర మాడ్యూళ్లలో భాగమని తెలిపింది. నిందితుల పై విచారణ చేపట్టినట్టు ఏటీఎస్ అధికారులు వెల్లడించారు. వీరితో ఇంకెవరికైనా సంబంధాలున్నాయా, వారి ప్రణాళికలేంటి అనే విషయాలు బయటపడే అవకాశమున్నట్టు తెలిపారు. ఈ విషయమై త్వరలోనే మీడియా సమావేశం నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు అధికారులు. 2024 జులైలో అల్ ఖైదా తో సంబంధమున్న నలుగురు ఉగ్రవాదులను గుజరాత్ ఏటీఎస్ అరెస్ట్ చేసింది. అరెస్టైన వారిలో ఇద్దరు గుజరాత్ వాసులు కాగా, మరో ఇద్దరు దిల్లీ, నొయిడా ప్రాంతాలకు చెందిన వారిగా గుర్తించారు. వారికి అల్ ఖైదా ఇండియన్ సబ్‌కాంటినెంట్ మాడ్యూల్ తో సంబంధమున్నట్టు తేల్చింది.

# మళ్లీ సొంత పార్టీని ఇరుకునపెట్టిన థరూర్.. అద్వానీపై పొగడ్తలతో దుమారం.. కాంగ్రెస్ స్పందన ఇదే!

- బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీపై శశిథరూర్ ప్రశంసలు
- థరూర్ వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదన్న కాంగ్రెస్
- ఒక సంఘటనతో అద్వానీని అంచనా వేయడం సరికాదన్న థరూర్
- థరూర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్‌లో చెలరేగిన అంతర్గత దుమారం
- గతంలోనూ మోదీ, వారసత్వ రాజకీయాలపై వ్యాఖ్యలతో వివాదాలు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ మరోసారి తన వ్యాఖ్యలతో సొంత పార్టీని ఇరకాటంలో పడేశారు. బీజేపీ కురువృద్ధుడు, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలు పూర్తిగా శశిథరూర్ వ్యక్తిగతమని, వాటితో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ అధిష్ఠానం ఆదివారం స్పష్టం చేసింది.వివరాల్లోకి వెళితే.. ఇటీవల 98వ పుట్టినరోజు జరుపుకున్న ఎల్‌కే అద్వానీకి శశిథరూర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. "గౌరవనీయులైన ఎల్‌కే అద్వానీకి 98వ జన్మదిన శుభాకాంక్షలు. ప్రజాసేవలో ఆయన నిబద్ధత, నిరాడంబరత, ఆధునిక భారత గతిని మార్చడంలో ఆయన పాత్ర చెరగనివి" అని థరూర్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా రామ్ జన్మభూమి ఉద్యమంలో అద్వానీ పాత్రను గుర్తుచేస్తూ ప్రముఖ న్యాయవాది సంజయ్ హెగ్డే వంటి వారు థరూర్‌ను తప్పుబట్టారు.ఈ విమర్శలపై థరూర్ స్పందిస్తూ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. ఒకే ఒక్క సంఘటన ఆధారంగా అద్వానీ సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని అంచనా వేయడం అన్యాయమని అన్నారు. "జవహర్‌లాల్ నెహ్రూ రాజకీయ జీవితాన్ని చైనాతో ఎదురైన ఓటమి ఆధారంగా, ఇందిరాగాంధీని ఎమర్జెన్సీతో ముడిపెట్టి పూర్తిగా అంచనా వేయలేం. అద్వానీజీకి కూడా అదే గౌరవాన్ని ఇవ్వాలని నేను నమ్ముతున్నాను" అని బదులిచ్చారు.

**కాంగ్రెస్ పార్టీ స్పందన**

ఈ వివాదం ముదరడంతో కాంగ్రెస్ పార్టీ అధికారికంగా స్పందించింది. పార్టీ మీడియా విభాగం అధిపతి పవన్ ఖేరా 'ఎక్స్'లో స్పందిస్తూ, "ఎప్పటిలాగే, డాక్టర్ శశిథరూర్ తన వ్యక్తిగత అభిప్రాయాలనే వెల్లడించారు. ఆయన తాజా వ్యాఖ్యలతో భారత జాతీయ కాంగ్రెస్ పూర్తిగా విభేదిస్తోంది" అని స్పష్టం చేశారు. అయినప్పటికీ, థరూర్ కాంగ్రెస్ ఎంపీగా, సీడబ్ల్యూసీ సభ్యుడిగా కొనసాగడం పార్టీలోని ప్రజాస్వామ్య, ఉదారవాద స్ఫూర్తికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.శశిథరూర్ కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టడం ఇది మొదటిసారి కాదు. ఇటీవలే ఆయన ఓ అంతర్జాతీయ మీడియా సంస్థకు రాసిన వ్యాసంలో "భారత్‌లో వారసత్వ రాజకీయాలకు ముగింపు పలికి, ప్రతిభకు పట్టం కట్టాల్సిన సమయం ఆసన్నమైంది" అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను అస్త్రంగా చేసుకున్న బీజేపీ, రాహుల్ గాంధీపై అసంతృప్తితోనే థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శించింది. గతంలో ప్రధాని నరేంద్ర మోదీని దేశంలో తిరుగులేని రాజకీయ శక్తిగా అభివర్ణించడం కూడా కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది.

# జూబ్లీహిల్స్ లో ముగిసిన ప్రచారం

- మొదటి పేజి తరువాయి

చేసుకునే ప్రయత్నం చేశారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం ఎన్నికల సంఘం 407 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా 139 సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్లతో నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. నవంబరు 11న పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం, ఈ నెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాన్ని వెల్లడిస్తారు. దీంతో అభ్యర్థుల భవితవ్యం తేలిపోనుంది.

# మహిళలకు మగ్గం వర్క్ లో నెలరోజుల పాటు నారాయణఖేడ్ లో ఉచిత శిక్షణ...

**నవంబర్ 09 (సి కే న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి**

స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యం లో నారాయణఖేడ్ లో నెలరోజుల పాటు గ్రామీణ మహిళలకు లిమగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ..లిఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ %వీ% రాజేష్ కుమార్ తెలిపారు.

శిక్షణకు వచ్చే మహిళలకు (18 సం నిండి ఉండి 45 సం లోపు) మద్యాహ్నం భోజనం కూడా ఉంటుందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కేంద్రప్రభుత్వం నుండి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుంది ,మరియు ఉచిత మగ్గం వర్క్ టూల్ కిట్ ఇవ్వబడును.

కావలసిన ధ్రువపత్రాలు:
1.రేషన్ కార్డ్ జిరాక్స్
2.ఆధార్ కార్డ్ జిరాక్స్
3.10%ష్త్ర% క్లాస్ మెమో జిరాక్స్ .
4. నాలుగు %జూఖుంంజూశీతీ ంఱఓవ జూష్ట్రశీశీం.
%5.బ్యాంక్ అకౌంట్ వివరాలు.
6.%ఝుర్వ ,ఱఅఎశీఎవ% ధ్రువపత్రాలు(ఓల్డ్ /న్యూ)
అప్లికేషన్ చివరి తేదీ: ౪10.11.2025
పూర్తి వివరాలకు ,7981247710,9490103390 నెంబర్ ల లో సంప్రదించగలరు

# అదుపు తప్పి, ఆటో బోల్తా నలుగురికి గాయాలు



**నవంబర్ 09 (సీ కే న్యూస్) చేగుంట:**అదుపు తప్పి ఆటో బోల్తా పడడంతో నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన, వివరాల ప్రకారం, చేగుంట మండల్ పోలంపల్లి గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది.

స్థానికులు బాధితుల వివరాల ప్రకారం చిన్నశంకరంపేట మండలం సంగాయిపల్లి గ్రామానికి చెందిన స్వామి (25), నర్సింలు (50), లక్ష్మి (60), నర్సమ్మ (40) దైవ దర్శనం కోసం చేగుంట మండలం కర్నల్ పల్లి గ్రామం లొ ఉన్న ఎల్లమ్మ ఆలయానికి దైవ దర్శనానికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. పొలంపల్లి సమీపంలో ఆటో అదుపుతప్పి రోడ్డుకింద బోల్తా పడడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ సమాచారం ఇవ్వగా,గాయపడిన వారిని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న చేగుంట ఎస్ ఐ 2, బిక్య నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

# ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యే గారికి అరుణాచలం శివ స్వామి వారి ప్రసాదం ఎమ్మెల్యే గారికి అందించడం జరిగింది

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కానుకుంట్ల యాదగిరి

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**



ఆలేరు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు గౌరవ శ్రీ బీర్ల అయిలయ్య గారిని మర్యాదపూర్వకంగా కలసి అరుణాచలం శివ స్వామి వారి ప్రసాదం ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కానుకుంట్ల యాదగిరి

# గిరిజన బిడ్డ ఎక్సైజ్ సీఐ జయశ్రీ కి అండగా ఉంటాం

● గిరిజనసంఘం రాష్ట్ర నాయకులు లావుడ్యా సత్యనారాయణ నాయక్...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నవంబర్ 09,**ఎంతో కష్టపడి కొలువు సాధించుకున్న అధికారి ఆమె మొదటి నుండి ఎవరికి భయపడని ముక్కుసూటి మానవత్వం కలిగిన ఎక్సైజ్ శాఖ సిఐగా పనిచేస్తున్న జయశ్రీ పై వస్తున్న ఆరోపణలు అవాస్తమని కావాలని కక్ష సాధింపు చర్యకు కొంతమంది కుట్ర పండుతున్నారని సిఐ జయశ్రీ కి గిరిజన సంఘం అండగా ఉంటుందని న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నామని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు లావుడ్యా సత్య నారాయణ నాయక్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి నుంచి ఆమె రాజీలేని ఉద్యోగం చేస్తుందని కావాలని కొందరు ఆమెపై కక్ష్య పెంచుకొని కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు ఆ శాఖలో ఎక్సైజ్ అసోసియేషన్ ఎన్నికల కాలపర్మతి ముగిసిపోయింది తిరిగి ఆ యూనియన్ లో అధిపత్యం చెలాయించేందుకు యూనియన్ రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి బాధ్యులైన రాజిరెడ్డి కరీం లు చేస్తున్న ఆసత్య ప్రచారమని ఈ సంఘటనను గిరిజన బిడ్డలమైన మనమందరం సంఘటితంగా తిప్పి కొట్టాలని సిఐ జయశ్రీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు సిఐగా పనిచేస్తున్న జయశ్రీ విధుల పట్ల ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నదని గ్రామాల్లో మద్యపానం నియంత్రణకు ఎంతో కృషి చేసిందని ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ ప్రభుత్వానికి ప్రభుత్వానికి మధ్య విక్రయాల ద్వారా ఆదాయాన్ని భద్రాద్రి జిల్లాలోని మొదటి స్థానంలో ఉంచారని తెలిపారు అయితే ఇటీవల ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న ఓ మహిళా కానిస్టేబుల్ ను సిఐ వేధిస్తుందని చెప్పటం హాస్యస్పందనంగా ఉందని అన్నారు అదే శాఖలో 8 సంవత్సరాల నుంచి మూడు మహిళ కానిస్టేబుల్ పనిచేస్తున్న రవి చేస్తున్నారని అయితే ఆరోపించిన మహిళ కానిస్టేబుల్ రెండేళ్ల నుంచి ఆ శాఖలో పనిచేస్తూ దాని తెలిపారు అదే శాఖలో పనిచేస్తున్న మిగతా సిబ్బంది సీఐ జయశ్రీ ఎంతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ నీ బద్ధతకు నిలువుట దంగా ఉన్నారని అన్నారు అలాంటి సీఐ మహిళా కానిస్టేబుల్ ని సంబంధిత వేధించటం వంటి ఆరోపణలో నిజం లేదని స్పష్టం చేశారు సీఐ మొదటి నుండి ఆ శాఖలో సంబంధిత ఉన్నంత అధికారుల మాట శిరసా వహించటమే సిఐ చేస్తున్న నేరమా అని ప్రశ్నించారు సిఐపై కావాలని యూనియన్ పెద్దలు కక్ష సాధింపుతో ఆ శాఖలో ఉన్న కిందిస్థాయి సిబ్బందితో చేతులు కలిపి కావాలనే ఇలాంటి ఆరోపణలకు ఆజ్యం పోషిస్తున్నారని అన్నారు యూనియన్ లలోని కొందరు పెద్దలు ఆటలు సాగవని ఎలాగైనా ఆ శాఖ నుండి సి ఐ ను తప్పించాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వారికి గిరిజన సంఘం నుండి గుణపాఠం తప్పదని హెచ్చరించారు ఒక వేళ మహిళా కానిస్టేబుల్ నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిన ఆ మహిళ కానిస్టేబుల్ ఎక్కడ చికిత్స పొందినది అనేది ఎవరికి తెలియకుండా ఉంచుట ముందుగానే అనుకున్న పథకం ప్రకారం కొందరి పెద్దల ప్రాబ్లంతో చేసినట్టు ఆరోపించారు యూనియన్ అధిపత్యం కొనసాగదనే అందుకు అడ్డుగా ఉన్న అధికారిని తొలగించాలని చూస్తున్న సిఐపై వస్తున్న అసత్య ప్రచారని తిప్పి కొట్టేందుకు గిరిజన సంఘాలు సిద్ధమవుతున్నారని అన్నారు దీన్ని పట్టి చూస్తే వీధుల్లో అంకిత భావాన్ని కలిగిన గిరిజన మహిళా సీఐ జయశ్రీ పై కావాలనే కక్ష కట్టినట్టు కనబడుతుంది అని ఆరోపించారు సిఐ జయశ్రీ ని ఆబాసపాలు చేయటానికి అసత్య ప్రచారాలు చేస్తూ ఆజ్యం పోస్తున్న తెర ఎనుక సిద్ధ వాస్తులు ఎవరో త్వరలో బయటపడుతుందని ఏది ఏమైనా సీఐగా అని చేస్తున్న గిరిజన బిడ్డ జయశ్రీ కి గిరిజన సంఘాలు సంఘటితంగా ఒకటై గిరిజన సిఐ కి న్యాయం జరిగే అంతవరకు ప్రత్యేక ఉద్యమానికి సిద్ధమవుతున్నామని లావుడ్యా సత్యనారాయణ నాయక్ హెచ్చరించారు.

# ఎన్ని ఆటంకాలు వచ్చినా చదవాలి...



● విద్యా దానం మహాదానం, దేశభక్తి ఆలాయాలే శ్రీ సరస్వతీ శిశు మందిరాలు.

● పదిమంది విద్యార్థుల విద్యా బాధ్యతలను తీసుకున్న విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 09,**చదవాలిరా ఎన్ని ఆటంకాలు వచ్చినా చదువు లేకపోతే బ్రతుకు పెద్ద సున్నరా అని దిశా నిర్దేశం చేసిన మన విద్యా సంస్కర్తల స్ఫూర్తిని ప్రతీ విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రహించాలని, శ్రీ సరస్వతి శిశు మందిర్ కమిటీ అధ్యక్షులు, విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు సూచించారు. శనివారం కొత్తగూడెం పట్టణం, కూలీలైన్ శ్రీ సరస్వతి శిశు మందిర్ లో జరిగిన విద్యార్థుల, తల్లిదండ్రుల, పాఠశాల కమిటీ, పుర ప్రముఖుల కమిటీ, కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రీ సరస్వతి శిశు మందిరాలు దేశవ్యాప్తంగా ఎంతోమంది విద్యార్థుల భవితవ్యానికి, దేశభక్తికి నిలయంగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. శిశు మందిరాల లో ప్రాంతీయ భాష, దేశ భాష తోపాటు సదాచారం, సంస్కృత విద్యలతో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు దేశ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలయ్యాయని ఆయన అభివర్ణించారు.ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు తల్లిదండ్రులన్నా దైవ సన్నిధులురా!! అనే దృక్పథం, దేశభక్తి, శిశు తరగతుల నుండి అలవడుతాయన్నారు. పాఠశాలలో చదివే పదిమంది పేద విద్యార్థులకు ఆయన పాఠశాల ఫీజును స్కాలర్షిప్ గా ప్రకటించారు. పాఠశాలకు అవసరమైన, విద్యార్థులు కూర్చునే బల్లలను, టెలివిజన్ ను బహుకరించారు. దేశభక్తి ధ్యేయంగా సాగుతున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యాసంస్కర్తలు స్కాలర్షిప్పు ఇచ్చుటకు ముందుకు రావాలని, విద్యాదానం మహాదానమని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాలల అభివృద్ధికి విద్యాసంస్కర్తలు దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. శిశు మందిరాల కమిటీలో సాగుతున్న ప్రతీ విద్యా సంస్కర్త పాఠశాలకు ఏదో ఒక రూపేనా సహకరించి అభివృద్ధికి దోహదపడాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.నాకు దేశం ఏమిస్తుంది ? నాకు ఎవరు ఏమిస్తారు ? అనే విషయాన్ని మనసు నుండి తీసివేసి, నేను దేశానికి ఏమి చేయగలను ? నేను పాఠశాలకు ఏ మేరకు సహాయ సహకారాలు అందించగలను ? అనే విషయంపై ప్రతి ఒక్క విద్యా సంస్కర్త, కమిటీ సభ్యులు, సమితి సభ్యులు, హితకారిణి సమాజం దృష్టి సారించి దేశభక్తి, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తల్లి దండ్రుల, కుటుంబ గౌరవ మర్యాదలు అలవరిచే శిశుమందిరాలకు సహాయ సహకారాలను అందించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కోశాధికారి ఆర్.ఎస్. రామానుజమ్ మాట్లాడుతూ పాఠశాల ప్రభుత్వ గుర్తింపు అనుమతులతో రాష్ట్ర ప్రభుత్వ విద్యా విషయ సూచనల ప్రకారం 1994 నుండి కొత్తగూడెం కూలీ లైన్ లో శ్రీ సరస్వతీ శిశుమందిర్ దినదినాభివృద్ధి చెందుతూ వర్ధిల్లుతుందని అన్నారు. శ్రీ సరస్వతీ విద్యా పీఠం అనుబంధంగా నడిచే శ్రీ సరస్వతీ శిశుమందిరాల ఆచార్యులకు విద్యా పీఠం ప్రత్యేక శిక్షణను అందిస్తూ, దేశ భక్తిని పెంపొందించే దిశగా పాఠశాలను నిర్వహిస్తుందని అన్నారు. శ్రీ సరస్వతీ శిశుమందిర్ కమిటీలోని సభ్యులైన అందరు విద్యా సంస్కర్తలు సహాయ సహకారాలు అందిస్తే పాఠశాల అభివృద్ధి ఇంకా ముందంజలో ఉంటుందని వారు హితవు పలికారు. పాఠశాల ప్రబంధకారిణి కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి మాట్లాడుతూ శ్రీ సరస్వతీ శిశుమందిరాలు విలువల తో కూడిన సదాచారం, ఆధ్యాత్మిక, సాంకేతిక, వైజ్ఞానిక విద్యను అందించుటలో కార్యదీక్షతో సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కమిటీ సభ్యులు, సమితి సభ్యులు, ఆచార్యులు, శ్రీ సరస్వతీ శిశుమందిర్ అధ్యక్షులు, విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమితీ అధ్యక్షులు పిల్లి రాజేశ్వరరావు ప్రబంధకారిణి, సభ్యులు మోడెమ్ మోహన్ రావు, ప్రధానాచార్య జి. స్రవంతి, గణిత శాస్త్ర విభాగ ఆచార్య రజిని, ఇంగ్లీష్ విభాగ ఆచార్య కల్పన, సైన్స్ విభాగ ఆచార్య కల్పన, సామాజిక శాస్త్రం ఆచార్యులు సాహిత్య, కిండర్ గార్డెన్ విభాగ ఆచార్యులు పద్మ, నర్సరీ విభాగ ఆచార్యులు ఆఫ్రిన్ లు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి.

– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 09,**జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు.జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.

భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు.

కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు.

ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# గేదెలను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు ...



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ ప్రధాన రహదారిపై చర్చి ఆవరణలో తొర్రూర్ డిపోకు చెందిన టి ఎస్ 26 జెడ్ 0030 నెంబర్ గల ఆర్టీసీ బస్సు గేదెలను ఢీ కొట్టింది .. ఈ ఘటనలో ఒక గేదెకు బస్సు బలంగా ఢీకొట్టడంతో ఒక గేదె చావు బ్రతుకుల మధ్య నడిరోడ్డు మీద కొట్టుమిట్టులాడుతు మృతి చెందింది. పాడి గేదే నిండు సుడి తో ఉండడంతో గేదె మరణం స్థానికులను గ్రామస్తులను కలచివేసింది.ఈ ఘటన చూసిన గ్రామానికి చెందిన గేదెల కాపరి ,యజమాని అడేపు సోములు అక్కడే సొమ్మసిల్లి పోవడంతో అతని ఆస్పత్రికి తరలించారు. ఘటన జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ బస్సు దూకి పరారయ్యాడు.బాధితుడికి న్యాయం చేయాలని కోరుతున్న గ్రామస్తులు, ప్రధాన రహదారిపై కాసేపు స్వల్ప ట్రాఫిక్ జాబ్. గేదెలను రోజువారీగా మేత అనంతరం ఇంటికి తరలిస్తుండగా ప్రమాదం జరిగింది అని స్థానికులు తెలిపారు . ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై అశోక్ ప్రమాదానికి గల వివరాలు సేకరిస్తున్నారు.

# సుగుణమ్మ మృతికి పలువురు సంతాపం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నాగులవంచ గ్రామానికి చెందిన సుగుణమ్మ సుగుణమ్మ రెండు సార్లు ఖమ్మం సమితి సభ్యురాలిగా, నాగులవంచ గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ గా ఎన్నికయ్యారు. తుది శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ –సభ్యురాలిగా సుగుణమ్మ కొనసాగారు. సుగుణమ్మ జాతీయ మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా నాయకురాలిగా రెండు దశాబ్దాల కాలం పాటు వివిధ హెూదాలలో పని చేశారు.ఆమె కుమారుడు వంకాయలపాటి సత్యనారాయణ సిపిఐ నుంచి నాగులవంచ బి2 ఎంపిటిసిగా ఎన్నికయ్యారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే పలువురు సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మత్కపల్లి మార్కెట్ కమిట్ చైర్మన్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,వంకాయలపాటి లచ్చయ్య, అంబటి సైదేశ్వరావు, అంబటివెంకటి,ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ చావ అరుణ్ కుమార్, ఆదర్శ స్కూల్ కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్,బిఆర్ఎస్ నాయకులుపాపినేని రంగారావు, కొల్లి బాబు, సామినేనిబాబురావు,పరిటాల లక్ష్మణ స్వామి, సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సామినేని అప్పారావు , ఆలస్యం రవి, తోటకురి వెంకటనరసయ్య, కందరబోయిన కొండలరావు, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య , వెచ్చామంగయ్య, శ్రీలంవెంకటేశ్వర్లు ,మండేపూడి మదన్,బిజెపి నాయకులు కొండా గోపి, మద్దినేని వెంకటేశ్వర్లు , అంబటి లచ్చయ్య,గించుపల్లిబాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# హలో మాల... చలో ఢిల్లీ...

- పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలి...
- రోస్టర్ జీవో నెంబర్ 99, జీవో నెంబర్ 29 లను పునః సమీక్షించాలి...
- ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలి....
- రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం...
- జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు... తోటమల్ల రమణమూర్తి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 09,**శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 29 లను పునః సమీక్షించాలని జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి డిమాండ్ చేశారు.రాజ్యాంగపరమైన హక్కుల సాధన కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ నెల 26న ఢిల్లీలో రాజ్యాంగ హక్కుల సాధన సభ నిర్వహించనున్న నేపథ్యంలో ఆదివారం జాతీయ మాల మహానాడు జిల్లా ఇన్ ఛార్జ్ చిట్టిమల్ల సమ్మయ్య, సూచనల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు నేతృత్వంలో జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాల మహానాడు కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు సెనగ ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని, దళితులపై దాడులు అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని,ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 15 శాతం నుండి 20 శాతానికి పెంచాలని, శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెంబర్ 99, జీవో నెంబర్ 29 లను పునర్ సమీక్షించాలని, రాజ్యాంగ విరుద్ధంగా జీవో నెంబర్ 99 రోస్టర్ విధానాన్ని పునర్ సమీక్షించాలని కోరుతూ ఈనెల 26న జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంటు స్ట్రీట్, జంతర్ మంతర్ వద్ద జరగనున్న రాజ్యాంగ హక్కుల సాధన సభకు జిల్లాలోని మాలలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యం లో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించి సమన్వయ కమిటీని నియమించారు.ఈ కమిటీకి కన్వీనర్లుగా శనగ ప్రభాకర్, దారా చిరంజీవి, సభ్యులుగా ఏడెల్లి గణపతి,జెట్టి మోహన్, మద్దేటి జయ, పుట్టి శ్రీను లను నియమించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడేళ్ల గణపతి, జిల్లా నాయకులు జెట్టి మోహన్, దారా చిరంజీవి, మద్దేటి జయ,పుట్టి శ్రీను, చర్ల మండల అధ్యక్షులు తోటమళ్ళ గోపాలరావు, ఇల్లందు మండల అధ్యక్షులు గుర్రం బిక్షపతి, జిల్లా యూత్ నాయకులు వాసుమల్ల గౌతం, గొర్రుముచ్చు సుధాకర్, చెట్టి కమలాకర్, గుర్రం చెన్నయ్య, గోలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ లంక భూముల్లో.. భూ బకాసురులు..!






- వానొచ్చే వరదొచ్చే.. సర్వే జాడ మరిచిన ఆ శాఖల అధికారులు..!!
- ఆనాడు ఉరుకులు పరుగులు
- ఒత్తిడిలు లేక మరేదైనా కారణమా..?
- ఇంతకీ లంక భూముల గుట్టును తేలుస్తారా..? లేదా??
- ఆ లంక భూముల సర్వేను అడ్డుకుంటున్న అదృశ్య శక్తులు ఎవరో..?
- సాగుకు అనుకూలంగా లేని భూములకు రెవెన్యూ పట్టాలు ఆపై రైతు భరోసా నిధులు స్వాహా..
- అనుమతులు లేని ఆ వ్యాపారం కొన్ని సంవత్సరాలు ఆటంకం లేకుండా నడిచిందా..?
- ఇంతకీ ఈ సమగ్ర సర్వే ఉంటుందా? గంగాపురం రెవిన్యూ లో గంగ మధ్యలో హక్కుల లొల్లి..!
- లంక భూముల వ్యవహారంపై సమగ్ర సంచలన కథనం..1లో... వేచి చూడండి...!

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం చిన్న మండవ గ్రామం లో మున్నేటి లంక భూములు ఫెన్సింగ్ వేసి గేటు పెట్టి కొందరు ఇసుక వ్యాపారాలు చేస్తున్నారు ఆ భూములో ఉన్న కొత్త పట్టా భూమికి తోడుగా మరి కొంత భూమి ఆక్రమించుకొని ఎన్నో ఎన్నో ఏళ్లుగాదండ కొనసాగించారు ఉచిత ఇసుక తీసుకెళ్లా అవకాశం ఉన్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు నుంచి సైతం వసూలు పాల్పడ్డారు ఈ వ్యవహారం పై సి కె న్యూస్ వరుస కథనాలు ప్రచురితమైనవి.

దీంతోకదిలిన రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించింది ఇసుక రవాణా కోసం మున్నేరులో వేసిన రోడ్డును తొలగించగా ఉన్నంత అధికారి ఆదేశాలతో లంక భూమిని సర్వే చేయవలసింది కానీ భారీ వర్షాలతో వరద ప్రభావం వల్ల సర్వే చేయలేకపోతున్నామని చెప్పి.. ఇప్పటివరకు కూడా వరద తగ్గిన అటువైపు అధికారులు చూడకపోవటం విమర్శలకు దారితీస్తున్నాయి... రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో ఇసుక రవాణా చేసే సమయంలో ట్రాక్టర్ కీ 1000 వసూల్ చేశారు..కోట్ల ఆదాయని గండి కొట్టారు రాజకీయ నాయకుల అండ ప్రోత్సాహంతో సర్వే చేయకుండా అధికారులు ఉంటున్నారని అనేది సందేహంగా మారింది...... సర్వే చేయకపోవడంతో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక లేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.. త్వరగా అధికారులు సర్వే చేసి భూములు యజమానులపై ఫైన్ వేసేలా చర్యలు తీసుకొని అట్టి పాస్ బుక్ రద్దు చేయాలని కోరుతున్నారు...

# ఘనంగా కమ్మ వారి కార్తీక మాస వన భోజనాలు

- కమ్మ మహిళా సేవా సమితి సభ్యుల ఔదార్యం
- అన్నారోగ్యంతో బాధపడుతున్న ప్రైవేట్ లెక్చరర్ శివ కుమార్ కు ఆర్థిక సహాయం
- ముఖ్య అతిథులుగా వరల్డ్ ఎగ్ కమిషన్ చైర్మన్ చిట్టూరి సురేష్ రాయుడు, కమ్మ వారి సేవా సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్

**సి కే న్యూస్ షాద్ నగర్:నవంబర్ 9:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో కమ్మ సేవా సమితి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్లో కార్తీక వన భోజనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు భాను శర్మ ధాత్రి పూజ ఉసరి చెట్టు దగ్గర నిర్వహించారు. అనంతరం నందమూరి తారక రామా రావు విగ్రహానికి పూలమాలలు వేసి హరీశ్ శర్మ యాంకరింగ్ లో గాయని గాయకులు పాటలతో అలరించారు. రాగిణి శర్మ నేతృత్వం లో చేసిన కూచిపూడి నృత్యం ప్రేక్షకుల్ని అలరించింది.

ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరల్డ్ ఎగ్ కమిషన్ చైర్మన్ చిట్టూరి సురేష్ రాయుడు, కమ్మ వారి సేవా సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ లు హాజరైనారు.

ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. ఎన్ని పనులు ఉన్నా షాద్ నగర్ కమ్మ బంధువులతో ఉన్న అనుబంధం మరిచిపోలేనిదని, నేటీ 10 వ వనమహొూత్సవంలో పాల్గొనటం ఆనందంగా ఉందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో లేని విధంగా మహిళలు వారి సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు చేయటం చాలా గొప్ప విషయం అన్నారు. కమ్మ సేవా సమితి షాద్ నగర్ అధ్యక్షులు పాతూరి వెంకట్రావు కృషి ఫలితంగా ఈ నాడు పౌల్ట్రీ రైతుల పన్ను రద్దు జరిగిందని, వేమునరేందర్ రెడ్డి గారి సహకారంతో మేము చేసిన ప్రయత్నాలతో ఇది జరిగిందని వాటి వివరాలు పూర్తిగా వివరించారు. కొంత మంది కావాలని ఏదేదో మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాటి వాళ్ళ ను పట్టించుకోవద్దని, మన పని మనం చేసుకుంటూ పోవాలని అన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా మీతో ఉంటానని హామీ ఇచ్చారు.





అనంతరం కమ్మ మహిళా సంఘం ఆధ్వర్యంలో అన్నారోగ్యంతో బాధపడుతున్న ప్రైవేట్ లెక్చరర్ శివ కుమార్ కు 25000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఇది చూసిన వారు మానవత్వంతో అందరూ కలసి సుమారు 1,50000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గాంధీ గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఆపరేషన్ల కు అయ్యే ఖర్చు మొత్తం ప్రత్యేక నిధుల నుండి ఇప్పిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి నాయకులు పాతూరి వెంకట్రావు , పినపాక ప్రభాకర్, గుదే వసంతరావు , బండారు పల్లి నాగేశ్వర్ రావు, వట్టికూటి రామసుబ్బారావు, వట్టికొండ ఎర్రయ్య, హరి కుమార్, శశి, జొన్నలగడ్డ శ్రీనివాస రావు, కొత్త ప్రభాకర్, మక్కపాటి మల్లేశ్వర రావు, కట్టా హరి, కొర్రపాటి శ్రీను, మలినేని సాంబశివ రావు, శ్రీనివాస్, పాతూరి భ్రమయ్య , పాతూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి.

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.





**మైలవరం, సీ కే న్యూస్ , నవంబర్ 09:** మైలవరం పట్టణం లోని వివేకానంద హైస్కూలులో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్, విజయవాడ కు చెందిన వైద్యులు రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ముందు జాగ్రత్తలు తీసుకుంటూ, ఎప్పటి కప్పుడు వైద్య పరీక్షలు చేయిస్తూ, తగు ఆరోగ్య నియమాలు పాటిస్తే అకస్మాత్తుగా వచ్చే ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందన్నారు. మంచి ఆహారపు అలవాట్లు, ప్రతిరోజూ వ్యాయాయంతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఈ సందర్భంగా మైలవరం మండలం లోని పుల్లూరు గ్రామానికి చెందిన మహిళ కె.రాజమ్మ ఆయాసం ఎక్కువగా ఉండి బాధపడుతూ ఉండగా ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన కళింగ సంస్కృతి శ్రీముఖ లింగంలో బాలియాత్ర వేడుకలు.





**ఆమదాలవలస, సీ కే న్యూస్ నవంబర్ 09:** శ్రీకాకుళం జిల్లా లోని పుణ్యక్షేత్రం శ్రీముఖ లింగంలో ప్రతీ ఏడాది అత్యంత భక్తి, వైభవాలతో నిర్వహించే ప్రాచీన బాలియాత్ర ఉత్సవం ఈ సంవత్సరం కూడా ఘనంగా ప్రారంభమైంది. ఈ పవిత్ర వేడుకలో రాష్ట్ర పి.యూ.సి. చైర్మన్, ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవి కుమార్ పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వర స్వామి దర్శనం అనంతరం, వంశధార నది తీరాన ఉన్న ఖారవేలు ఘాట్ వద్ద దీపోత్సవ కార్యక్రమం అత్యంత అద్భుతంగా సాగింది. వేలాది భక్తులు నదీ తీరంలో దీపాలు వెలిగించి కళింగ సంస్కృతికి వెలుగులు నింపారు. ఈ బాలియాత్ర ప్రాచీన కళింగ భారత సంప్రదాయంలో ఒక విశిష్ట భాగం. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఉత్సవం, కళింగ రాజుల కాలంలో సముద్ర యాత్రలు ప్రారంభించే సందర్భంలో నిర్వహించబడేది. అప్పటి నుంచి ఇది కళింగ ప్రజల సాహసస్ఫూర్తి, వాణిజ్య చాతుర్యం, సాంస్కృతిక వారసత్వంకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ సందర్భంగా కూన రవి కుమార్ మాట్లాడుతూ శ్రీముఖలింగం లోని బాలియాత్ర మన ప్రాంతీయ గర్వకారణం. ఇది మన పూర్వీకుల ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవాన్ని స్మరింపజేస్తుంది. ఇలాంటి ప్రాచీన సంప్రదాయాలు కొత్త తరాలకు పరిచయం కావడం ఎంతో అవసరం, అని తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, భక్తులు, పండితులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# జగన్ పాలనలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి మంత్రి జనార్ధన్ రెడ్డి





**విజయవాడ, సి కే న్యూస్ : నవంబరు 09:** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు చేసిన పాపాలు ఇప్పటికీ ప్రజలను వెంటాడుతున్నాయని విమర్శించారు. జగన్ పాలనలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆక్షేపించారు. ఏపీ రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఆదివారం విజయవాడలో జరిగింది. 14 మంది డైరెక్టర్ల తో ఏపీ రోడ్ డెవలప్ మెంట్ ఎండీ శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజలు వేల కిలో మీటర్లు రోడ్ల పై నడవలేని పరిస్థితిని గత జగన్ ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. సీఎం చంద్రబాబు అధికారం లోకి రాగానే రూ. 1,061 కోట్లతో ఐదునెలల్లోనే దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేశామని స్పష్టం చేశారు. ఏపీ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా సీఎం చంద్రబాబు రోడ్లను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు రోడ్ల అభివృద్ధికి రూ. 2,800 కోట్లని కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు మంత్రి జనార్దన్ రెడ్డి. మరో రూ. 1,000 కోట్ల రోడ్ల అభివృద్ధి పనులు టెండర్లు పిలిచే దశలో ఉన్నాయని వివరించారు. ఏపీలో పలు కీలక రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకొంటున్నారని ఉద్ఘాటించారు. పీపీపీ విధానంలో ప్రజల పై టోల్ భారం పడకుండా సీఎం చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎవరికీ ఇబ్బందులు లేకుండా కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

రోడ్ల సమస్యని వైసీపీ పట్టించుకోలేదు: ప్రగడ నాగేశ్వరరావు గత జగన్ ప్రభుత్వంలో రోడ్లు దారుణంగా ఉన్నాయని ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వర రావు ఆరోపించారు. రోడ్ల సమస్య పరిష్కారాన్ని గత వైసీపీ ప్రభుత్వం ఎందుకు పట్టించు కోలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పులు సరిచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. రోడ్ల విషయంలో అధికారులు ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఏపీలో రోడ్లను అభివృద్ధి చేయాలని మార్గనిర్దేశం చేశారు. డైరెక్టర్లు వారి ప్రాంతాల్లోని రహదారుల పరిస్థితిని సమీక్షించి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టి కి తీసుకురావాలని ఆదేశించారు. రోడ్ల అభివృద్ధికి డైరెక్టర్లు అందరూ సహకరించాలని ప్రగడ నాగేశ్వర రావు విజ్ఞప్తి చేసారు.

# వాడపల్లి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న స్పీకర్



**గోదావరి, సి కే న్యూస్ : నవంబర్ 09:** వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యనపాత్రుడు. కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ని ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబంతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. తెదేపా యువనాయకులు బండారు సంజీవ్ ఆయన వెంట ఉన్నారు. శాసనసభాపతి అయ్యన్న పాత్రుడు, కుటుంబసభ్యులకు ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు సకుటుంబంగా స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు వారికి వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమీషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు శాసన సభాపతికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# గార్విన్ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా



**గాజువాక, సి కే న్యూస్ : నవంబర్ 09:** ముస్లిం మైనారిటీలకు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు అన్నారు. గాజువాక 70 వ వార్డు, ఎల్ వి నగర్ లోని నూర్ ఈ ఇస్లాం మసీదు లో గ్యారవి షరీఫ్ ఉత్సవాలు ఆదివారం జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్ధనల అనంతరం పల్లాను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ముస్లింలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. మజీద్ ముందు ఉన్న రోడ్డును అభివృద్ధి చేయడమే కాకుండా దీని పక్కనే షియా ముస్లింలకు మసీదు నిర్మాణాని కై స్థలం కేటాయించినట్లు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ఖురాన్ చదివిన అనంతరం ముఫ్తీ మహమ్మద్ జాఫర్ గార్వి షరీఫ్ యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ రెహమాన్, వార్డు నేతలు చట్టి గోపి, కొయిలాడ శంకర్రావు, గోమాడ వాసు, ఆఫీజ్ రెహమాన్, మహమ్మద్ భాషా, సిలార్ బాబా, మహమ్మద్ భాయ్, రహీం, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# కనకదాసు విగ్రహాన్ని వితరణ చేసిన మంత్రి సవిత





**పెనుకొండ, సి కే న్యూస్ :, నవంబర్ 09:** సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం కనగాణపల్లి మండలం తూముచెర్ల గ్రామానికి చెందిన కురుబ కులస్తులు మంత్రి సవిత ని పెనుకొండ క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కనకదాసు విగ్రహాన్ని అందజేయాలని కులస్తులు కోరగా వెంటనే స్పందించి విగ్రహాన్ని తన తండ్రి కీర్తిశేషులు ఎస్. రామచంద్రా రెడ్డి జ్ఞాపకార్థం అందజేసిన మంత్రి సవిత. ఈ సందర్భంగా మంత్రి సవిత కు కృతజ్ఞతలు తెలిపిన కురుబ కులస్తులు.

# విద్యా విధానంలో నూతన ఒరవడికి మంత్రి లోకేష్ శ్రీకారం..



**విజయవాడ, సి కే న్యూస్ :నవంబర్ 09:** దిల్లీ వెళ్లిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు గన్నవరం ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి ప్రతిభ ఆధారంగా దిల్లీ వెళ్లిన 52 మంది విద్యార్థులు ఆదివారం తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు మాట్లాడుతూ 52 మంది విద్యార్థులను ఎంపిక చేసి మూడు రోజులు పాటు దిల్లీ పర్యటనకు పంపిన మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యా విధానంలో నూతన ఒరవడికి లోకేష్ శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఈ యాత్ర విద్యార్థుల మనోవికాసానికి ఎంతో దోహదపడుతుందని వివరించారు. నిధులు కొరత ఉన్నప్పటికీ విద్య వ్యవస్థను పరుగులు పెట్టిస్తున్న వ్యక్తి మంత్రి నారా లోకేష్ అని కొనియాడారు. విద్యార్థులు ఏ కోర్స్ చదివితే వెంటనే ఉద్యోగాలు వస్తాయనే దాని పై లోకేష్ దృష్టి పెడుతున్నారని చెప్పారు. విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం ఈ యాత్ర తొలి అడుగని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమగ్ర శిక్ష అభియాన్ కో ఆర్డినేటర్ కల్పన మాట్లాడుతూ నాసా ఇంటర్నేషనల్ సైన్స్ ఇంజనీర్లతో విద్యార్థులను ఇంట్రాక్షన్ చేయించినట్లు తెలిపారు. రాకెట్ తయారు చేసే విధానం, లాంచ్ చేసే విధానాన్ని చూసి విద్యార్థులు గొప్ప అనుభూతి పొందారని పేర్కొన్నారు. ఇస్రో అధికారులు విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్నారని ఆమె చెప్పారు. అనంతరం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కేశినేని వెంకటేశ్వర్లు మాట్లాడారు. తొలిసారి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు పేద, మధ్యతరగతి పిల్లలను విమానం ఎక్కించారని తెలిపారు. రాష్ట్ర స్థాయి గురించి చర్చించుకునే విధంగా ఈ విమాన ప్రయాణం జరిగిందని ఆయన స్పష్టం చేశారు.

# మైలవరం నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గానికి సముచిత స్థానం.

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.
- కాపు కళ్యాణ మండపానికి రూ.10 లక్షల విరాళం.





**మైలవరం, సి కే న్యూస్ : నవంబర్ 09:** మైలవరం నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మైలవరం పట్టణంలో నిర్మించనున్న కాపు కళ్యాణ మండప నిర్మాణానికి వంగవీటి రంగా పేరుతో రూ. 10 లక్షల విరాళాన్ని ప్రకటించారు. మైలవరంలో శ్రీ కృష్ణదేవరాయ ఛారిటబుల్ సొసైటీ మైలవరం పట్టణ కాపు సంఘం కార్తీక వనసమారాధన కార్యక్రమంలో జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పేదల పక్షపాతి, ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంపద అయిన మైలవరం పట్టణంలో దివంగత వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని నెలకొల్పిన అవకాశం తనకు ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ పరిధిలో కాపు సామాజిక వర్గానికి తగు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. అందరం అన్నదమ్ముల్లా కలిసి మెలిసి మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని పేర్కొన్నారు. ఎటువంటి విభేదాలు లేకుండా అందరం సమైక్యంగా ముందుకు వెళ్ళాలని, జాతి నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ ఉత్తర తీరాన్ని కుదిపేసిన భూకంపం సునామీ హెచ్చరిక జారీ

**జపాన్ : సి కే న్యూస్ :** జపాన్ ఉత్తర ప్రాంతాలను ఆదివారం శక్తి వంతమైన భూకంపం కుదిపేసింది. దీంతో సునామీ హెచ్చరికను అధికారులు జారీ చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం 6.7 తీవ్రతతో ఉన్న ఈ భూకంపం జపాన్ ఇవాటే ప్రిఫెక్చర్ తీరానికి సమీపంగా, సముద్ర మట్టం నుండి సుమారు 10 కిలో మీటర్ల లోతులో సంభవించింది. ఇప్పటి వరకు ఎలాంటి ఆస్తి నష్టం పై నివేదికలు లేవు. అలాగే, ఆ ప్రాంతం లోని రెండు అణు విద్యుత్ కేంద్రాల్లో ఎలాంటి అసాధారణతలు గమనించలేదని అధికారులు తెలిపారు. వాతావరణ సంస్థ ఉత్తర తీరప్రాంతాలకు గరిష్టంగా ఒక మీటరు ఎత్తు వరకు సునామీ వచ్చే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. భూకంపం వచ్చిన గంట తర్వాత కూడా సునామీ హెచ్చరిక కొనసాగింది. ప్రజలను తీరప్రాంతాల నుండి దూరంగా ఉండాలని ప్రభుత్వ ప్రసార సంస్థ ఎన్‌హెచ్‌కే సూచించింది. సునామీ ప్రమాదం ఇంకా కొనసాగు తోందని, తీర ప్రాంతంలో మరిన్ని ప్రకంపనలు రావచ్చని హెచ్చరించింది. ఇవాటే ప్రిఫెక్చర్ లోని ఓఫునాటో నగరంలో, ఓమినాటో పోర్ట్ వద్ద సుమారు 10 సెంటీమీటర్ల ఎత్తులో సునామీ అలలు నమోదయ్యాయని ఎన్‌హెచ్‌కే తెలిపింది. ఆ ప్రాంతంలో బుల్లెట్ రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయని సంస్థ పేర్కొంది. భూకంపాల కారణంగా కొంత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడిందని క్యోడో న్యూస్ తెలిపింది. జపాన్ పసిఫిక్ "రింగ్ ఆఫ్ ఫైర్" ప్రాంతంలో ఉంది. ఇది ప్రపంచంలో అత్యధిక భూకంపాలు సంభవించే ప్రాంతాలలో ఒకటి. ఇదే ప్రాంతంలో 2011 మార్చిలో భూకంపం సంభవించింది, సునామీ రావడంతో ఘోర ప్రాణనష్టానికి దారితీసింది.



# తటస్థ ఓటర్లే జూబ్లీ ఫలితాన్ని డిసైడ్ చేసేది!

రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్ టాపిక్ గా మారిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన ఆసక్తికర చర్చ ఒకటి ఇప్పుడు ప్రధాన రాజకీయ పార్టీలకు నిద్ర లేకుండా చేస్తోంది. జూబ్లీహిల్స్ లోని 4 లక్షల ఓటర్లలో ఎంత మంది పోలింగ్ రోజున ఓట్లు వేసేందుకు వస్తారు? వీరిలో ఏ వర్గానికి ఎంత వాటా ఉందన్నది ఒక చర్చ అయితే.. పార్టీల పరంగా కాకుండా తటస్థంగా ఉండే ఓటర్లు వేసే ఓటే.. జూబ్లీహిల్స్ విజేతను డిసైడ్ చేస్తారని అంటున్నారు. అదెలా అంటే.. దానికి అసలు కారణం ఒకటుంది.సాధారణంగా ఎన్నికలు ఏవైనా.. తటస్థ ఓటర్లు ఐదు నుంచి ఆరు శాతం వరకు ఉంటారు. ఎన్నికల ఫలితాల్ని వీరు డిసైడ్ చేయలేరు. కానీ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాత్రం అందుకు భిన్నంగా తటస్థ ఓట్లు 16 శాతం ఉన్నట్లుగా సర్వే సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. అంటే.. వంద మంది ఓటు వేస్తే.. వారిలో 16 మంది తాము ఎవరికి ఓటు వేసే విషయాన్ని పోలింగ్ రోజున డిసైడ్ అయ్యే వీలుందంటున్నారు.ఇప్పటికే హెూరాహెూరీగా.. నువ్వా నేనా? అన్న రీతిలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్.. బీఆర్ఎస్ లు పోటాపోటీగా ప్రచారం చేస్తున్న వేళ.. మెజార్టీ చాలా తక్కువగా వచ్చే వీలుంది. ఇలాంటి వేళలో.. పార్టీలకు అతీతంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటేసే తటస్థ ఓటర్లు 16 శాతం ఉండటంతో.. వారి ఓటే కీలకంగా మారనుంది. వారు ఎటువైపు మొగ్గితే విజయం వారి పక్షాన నిలుస్తుందని చెబుతున్నారు.ఇదంతా ఒక ఎత్తు అయితే జూబ్లీహిల్స్ ఉపపోరులో మొత్తం ఆరు డివిజన్లు ఉన్నాయి. వాటికి సంబంధించి అధికార కాంగ్రెస్.. విపక్ష బీఆర్ఎస్ కు చెందిన కీలక నేతలు ఎవరికి వారు తమకు పట్టున్న డివిజన్ల లెక్క వారు చెబుతున్నారు. మెజార్టీ డివిజన్లలో తమకే పట్టు ఉందంటూ పోటాపోటీగా లెక్కలు చెబుతున్న నేపథ్యంలో.. ఉప ఎన్నికల ఫలితాలే నిజమేమిటన్నది డిసైడ్ చేస్తారని చెప్పాలి. అందుకు మరో వారం వెయిట్ చేయక తప్పదు.




# రియల్ పుష్పలు ఈ నలుగురేనా..! గబ్బర్ సింగ్ లిస్టు వైసీపీ నేతలదేనా?

ఎర్ర చందనం స్మగ్లర్లకు వార్నింగు ఇస్తూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తిరుపతి ప్రాంతంలో నలుగురు కింగ్ పిన్స్ ఉన్నట్లు తనకు సమాచారం ఉందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికైనా స్మగ్లింగు ఆపేయాలని లేదంటే తన యాక్షన్ ఎలా ఉంటుందో చూస్తారని పవన్ చాలా సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్న ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనంగా మారాయి. ప్రధానంగా పర్యావరణంతోపాటు ఆధ్యాత్మికతను మేలవించి ఎర్రచందనంపై పవన్ చేసిన వ్యాఖ్యలను పరిశీలిస్తే ఈ విషయంలో ఆయన కఠినంగా ఉన్నట్లు స్పష్టమవుతోందని అంటున్నారు.ఎర్రచందనం స్మగ్లింగును ఉక్కుపాదంతో అణిచివేస్తానని పవన్ వార్నింగు ఇవ్వడం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహం కూడా ఉందని అంటున్నారు. తన సొంత ప్రాంతమైన తిరుపతిలో ఎర్రచందనం స్మగ్లింగులో ప్రతిపక్ష వైసీపీ నేతల పాత్రపై ముఖ్యమంత్రికి అవగాహన ఉందని అంటున్నారు. ఆయన ప్రోద్బలంతోనే పవన్ రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు. తాను ఏం అనుకున్న మొండిపట్టుదలతో సాధించే గుణం ఉన్న పవన్ అయితేనే ఒత్తిళ్లకు తల వంచక పని చేస్తారన్న నమ్మకంతోనే చంద్రబాబు ఈ బిగ్ టాస్క్ ఇచ్చి పవన్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్సును రంగంలోకి దించారని అంటున్నారు.ఇక ముఖ్యమంత్రి మార్గనిర్దేశంలో రంగంలోకి దిగిన పవన్.. ఎర్రచందనం చెట్లకు బార్ కోడింగ్ తీసుకురావడంతోపాటు టాస్క్ ఫోర్సుకు పూర్తి అధికారాలకు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా 'ఆపరేషన్ కగార్'ను ప్రస్తావించిన పవన్.. అవసరం అనుకుంటే స్మగ్లర్ల ఎన్ కౌంటర్లకు వెనుకాడబోమని సంకేతాలిచ్చినట్లు చెబుతున్నారు. ఇక డిప్యూటీ సీఎం పవన్ రంగంలోకి దిగిన తర్వాత రెడ్ సాండిల్ స్మగ్లర్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ముఖ్యంగా గత ప్రభుత్వంలో ఎర్రచందనం స్మగ్లింగు ఎక్కువగా జరిగిందని పవన్ ఆరోపిస్తుండగా, నలుగురు వైసీపీ నేతలపై ఉన్న అనుమానాలకు ఏమైనా ఆధారాలు లభించాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పవన్ పర్యటన తర్వాత రీల్ పుష్పలో ఉన్నట్లే పుష్ప, కొండారెడ్డి, మంగళం శ్రీను, మురుగన్ పాత్రధారులు రియల్ స్టోరీలోనూ ఉన్నారా? అనే చర్చ జరుగుతోంది. ఈ నలుగురు కింగ్ పిన్స్ ఎవరన్న అనుమానంతో పలువురు నేతల పేర్లతో అంతా ఆరా తీస్తున్నారు.



# ఒలింపిక్స్ 2028 : భారత్ వర్సెస్ పాక్ పోరు లేనట్లే.. కారణమిదే

లాస్ ఏంజెలెస్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చడం ఒక చారిత్రక పరిణామం. కానీ ఈ వార్త భారత్-పాకిస్థాన్ అభిమానులకు మిశ్రమ అనుభూతిని ఇస్తోంది. 128 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒలింపిక్స్‌లో క్రికెట్ మళ్లీ భాగం కాబోతున్నప్పటికీ క్రీడాభిమానులు ఎంతగానో ఎదురుచూసే దాయాదుల పోరు భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ఈ మెగా ఈవెంట్‌లో జరిగే అవకాశం లేదని తెలుస్తోంది.

**ఒలింపిక్స్‌లో క్రికెట్ చరిత్ర**


చరిత్రలో కేవలం ఒకే ఒక్కసారి 1900లో ఫ్రాన్స్‌లోని పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను నిర్వహించారు. ఆ పోటీలో బ్రిటన్ జట్టు ఫ్రాన్స్‌ను ఓడించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. సరిగ్గా 128 సంవత్సరాల తర్వాత 2028లో లాస్ ఏంజెలెస్‌లో జరగబోయే ఒలింపిక్ క్రీడల్లో క్రికెట్ మళ్లీ భాగం కావడం క్రీడా ప్రపంచంలో ఒక పెద్ద వార్త. ఈ టోర్నీని టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు.

**ఐసీసీ నూతన అర్హతా నిబంధనలతో భారత్-పాకిస్థాన్ పోరుకు అడ్డంకి**

అభిమానులకు నిరాశ కలిగించే ముఖ్య కారణం ఐసీసీ రూపొందించిన నూతన అర్హతా నిబంధనలు. ఒలింపిక్స్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను పరిమిత జట్లతో పురుషులు, మహిళల విభాగాల్లో తలా 6 జట్లు నిర్వహించాలని ఐసీసీ నిర్ణయించింది. ప్రతి ఖండం ఆసియా, ఓషియానియా, యూరప్, ఆఫ్రికా నుంచి కేవలం ఒక్క జట్టుకే అవకాశం లభిస్తుంది. ఈ ఎంపిక ఆయా ఖండాల్లోని జట్ల ఐసీసీ ర్యాంకింగ్స్ ఆధారంగా జరుగుతుంది. ఆతిథ్య దేశంగా లాస్ ఏంజెలెస్ 2028 క్రీడలకు ఆతిథ్యం ఇస్తున్నందున అమెరికా ఈ క్రీడల్లో తప్పనిసరిగా ఓ జట్టుగా ఆడుతుంది.. ర్యాంకింగుల ఆధారంగా ప్రతి ఖండం నుంచి 1 చొప్పున నాలుగు జట్లు వస్తాయి. క్వాలిఫయర్ రౌండ్ ద్వారా 1 జట్టు ను ఎంపిక చేస్తారు.

**ఆసియా నుంచి భారత్‌కే పెద్దపీట**

ఐసీసీ ర్యాంకింగ్స్ ఆధారంగా చూస్తే ఆసియా ఖండం నుంచి భారత్ అత్యుత్తమ ర్యాంకింగ్‌లో ఉంది. ఐసీసీ వర్గాలు అంచనా వేస్తున్న ప్రాంతీయ అర్హత జట్లు చూస్తే ఆసియా నుంచి భారత్, ఓషియానియా నుంచి ఆస్ట్రేలియా, యూరప్ నుంచి ఇంగ్లాండ్, ఆఫ్రికా నుంచి దక్షిణాఫ్రికా, ఆతిథ్య దేశంగా అమెరికా ఆడనున్నాయి. ఈ లెక్కన ఆసియా నుంచి ఒక్క భారత్‌కు మాత్రమే నేరుగా చోటు దక్కుతుంది. దీంతో పాకిస్థాన్‌కు ఒలింపిక్స్‌లో పాల్గొనే అవకాశం దాదాపుగా లేనట్టే కనిపిస్తోంది. పాకిస్థాన్ అర్హత సాధించాలంటే.. ఒకే ఒక్క స్థానం ఉన్న క్వాలిఫయర్ రౌండ్‌లో విజయం సాధించాల్సి ఉంటుంది, అది కూడా అత్యంత కష్టంతో కూడుకున్న విషయంగా చెప్పొచ్చు. ప్రపంచంలోని అన్ని జట్లకు ఈ క్వాలిఫైయర్స్ లో పోటీపడుతాయి.
అందుకే, ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా చూసే భారత్-పాకిస్థాన్ హై-వోల్టేజ్ మ్యాచ్ 2028 ఒలింపిక్స్ వేదికగా
కనిపించకపోవచ్చనే వార్త నిస్సందేహంగా నిరాశపరిచే అంశం. దీనిపై ఐసీసీ నుంచి అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది. ఏమైనా ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్ పునరాగమనం, ఈ క్రీడను ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరించడానికి ఒక గొప్ప అవకాశం కల్పిస్తోంది.
ఈ కఠినమైన నిబంధనల కారణంగానే భారత్-పాకిస్థాన్ మధ్య మ్యాచ్‌ను 2028 ఒలింపిక్స్ వేదికగా చూసే అవకాశం అభిమానులకు లేనట్లే అని స్పష్టమవుతోంది. క్రికెట్‌కు అంతర్జాతీయ వేదికపై గుర్తింపు లభించినప్పటికీ దాయాదుల పోరును మిస్ అవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ఐసీసీ దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉంది.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. అసలు ఆట మొదలైంది

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారం చివరి అంకానికి చేరుకుని, ఆదివారం నవంబర్ 9 సాయంత్రం 6 గంటలకు ముగిసింది. మైకులు, ర్యాలీలు, రథాలు మూగబోనున్నాయి.. చివరి రోజున ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తమ ప్రాభవాన్ని, పట్టుదలను ప్రదర్శిస్తూ మాటల తూటాలతో ప్రత్యర్థులపై దండయాత్ర చేశాయి. పార్టీల నాయకులు ఈ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. దీనితో ప్రచారం పీక్‌కు చేరింది.

**చివరి రోజు హెూరాహెూరీ ప్రచారం**

పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న కొద్దీ, అభ్యర్థులు ఓటర్లను వ్యక్తిగతంగా చేరుకోవడానికి ప్రయత్నించారు. అభివృద్ధి వాగ్దానాలు, స్థానిక సమస్యల పరిష్కార హామీలు ప్రచారంలో ప్రధానాంశాలుగా నిలిచాయి. అధికార కాంగ్రెస్ గెలిచి తీరాలని, బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని, బీజేపీ ఇక్కడ సత్తా చాటి రాష్ట్రంలో తమ ఉనికిని బలోపేతం చేసుకోవాలని పట్టుదలతో ఉన్నాయి. ప్రచారం ఈరోజు ముగియనుండడంతో అసలు ఆట మొదలు కాబోతోంది. పార్టీలన్నీ ఓటర్లకు తాయిలాలు పంచేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు ప్రచారం సాగుతోంది. పోలీసులు కూడా ప్రలోభాలకు అడ్డుకట్ట వేయడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

**పోలీస్ నిఘా.. వైన్ షాపుల బంద్**

ప్రచార సమయం ముగిసిన వెంటనే ఎన్నికల కోడ్ మరింత కఠినంగా అమలు కానుంది. పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11న సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గంలో వైన్స్ షాపులు, బార్‌లు మూసివేయబడతాయి. ప్రచారం ముగిసినప్పటికీ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉన్నందున, డబ్బు పంపిణీని అడ్డుకునేందుకు పోలీసులు ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేస్తున్నారు.

**ఏపీ ప్రజల 'టెన్షన్'.. వందల కోట్ల బెట్టింగ్‌లు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై తెలంగాణ ప్రజల కంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలే అధిక ఆసక్తిని కనబరుస్తున్నట్లు సమాచారం. ఈ నియోజకవర్గంలో ఏపీ నుంచి వచ్చినవారు అధికంగా ఉండటమే దీనికి ప్రధాన కారణం. అయితే, అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే నియోజకవర్గంలో అనేక హెూటళ్లు, లాడ్జీలలో బస చేస్తున్న చాలామంది ఏపీ వ్యక్తులు బెట్టింగ్‌ల కోసమే ఇక్కడికి వచ్చారని ఓ ప్రచారం జోరుగా సాగుతోంది. ఎవరు గెలుస్తారు, ఏ పార్టీ ఓడిపోతుంది.. గెలిచే అభ్యర్థికి ఎంత మెజారిటీ వస్తుంది అనే అంశాలపై బెట్టింగులు జోరుగా సాగుతున్నాయని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి సునీత విజయావకాశాలపై ప్రధానంగా బెట్టింగ్‌లు నడుస్తున్నాయని అంటున్నారు. ఓ అంచనా ప్రకారం ఈ ఉప ఎన్నికలపై దాదాపు ?300 కోట్ల నుంచి ?400 కోట్ల వరకు బెట్టింగులు నడుస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది ప్రత్యేక ముఠాగా ఏర్పడి, ఎప్పటికప్పుడు సర్వే చేయించుకుని, దాని ఆధారంగా బెట్టింగుల వ్యవహారాన్ని నడుపుతున్నట్లు సమాచారం.

**ఉప ఎన్నిక కీలక తేదీలు**

నవంబర్ 9 (ఆదివారం) సాయంత్రం 6 గంటలతో ప్రచారం ముగియనుంది. రెండు రోజుల తర్వాత నవంబర్ 11 (మంగళవారం)న పోలింగ్ జరుగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. ఎన్నికల సంఘం పోలింగ్ నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేసింది. ప్రచారం ముగియడం, బెట్టింగ్‌ల జోరు నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం కోసం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## బిగ్ అప్ డేట్... ప్రపంచ పారిశ్రామిక పటంలో కుప్పం ముద్ర!



ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాష్ట్రం పారిశ్రామికంగా ఊహించని స్థాయిలో అభివృద్ధి చెందుతుందనే కామెంట్లు వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. అటు ఐటీ పరిశ్రమలతో పాటు మరెన్నో పరిశ్రమలు ఏపీ వైపు అడుగులు వేస్తున్నాయి. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ దీనికి తాజా ఉదాహరణ కాగా... అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా కుప్పానికి గుడ్ న్యూస్ చెప్పింది కూటమి ప్రభుత్వం.
అవును... రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అనేది నెగిటివ్ సౌండ్ అయితే.. అదే రాజు తలచుకుంటే అభివృద్ధికి కొదవా అనేది పాజిటివ్ సౌండ్, ప్రస్తుతం ఏపీలో బలంగా వినిపిస్తోన్న సౌండ్ అని అంటున్నారు పరిశీలకులు. అందుకు కారణం ప్రపంచవ్యాప్తంగా దిగ్గజ సంస్థలు ఏపీవైపు అడుగులు వేయడమే. ఈ క్రమంలో తాజాగా ప్రపంచ పారిశ్రామిక పటంలో కుప్పం ముద్ర కనిపించే కీలక పరిణామం చోటు చేసుకుంది.ఇందులో భాగంగా... ప్రఖ్యాత ఆదిత్య బిర్లా గ్రూప్ కు చెందిన హిందాల్కో ఇండస్ట్రీస్ కుప్పంలో కొత్త అల్యూమినియం ఎక్స్ ట్రూషన్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి రూ.586 కోట్లు పెట్టుబడి పెడుతోంది. ఈ ప్లాంట్ ఐఫోన్ ల కోసం హై-గ్రేడ్ అల్యూమినియం ఛాసిస్ ను ఉత్పత్తి చేస్తుంది. అంటే.. ఈ కీలకమైన ఆపిల్ భాగాలు ఇప్పుడు కుప్పంలో తయారు చేయబడతాయన్నమాట. ఇది కుప్పానికి మహా గొప్ప శుభవార్త!

**మంత్రి నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు!:**

ఈ సందర్భంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఆదిత్య బిర్లా గ్రూపుకు చెందిన హిందాల్కో ఇండస్ట్రీస్ రాష్ట్రానికి రావడం మన ఎలక్ట్రానిక్స్ ఎకో సిస్టంలో కీలక మలుపని అన్నారు. ఈ కీలక పరిణామం ద్వారా యాపిల్ గ్లోబల్ సప్లై చైన్ లో ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామి కానుందని తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఎక్స్ వేదికగా వెల్లడించారు.ఇందులో భాగంగా... కుప్పంలో రూ.586 కోట్ల పెట్టుబడితో అత్యాధునిక అల్యూమినియం ఎక్స్ ట్రూజన్ ప్లాంట్ ఏర్పాటు కాబోతుందని.. దీనిద్వారా సుమారు 613 మందికి ప్రత్యక్షంగా, మరెందరికో పరోక్షంగా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని వెల్లడించారు. వేగవంతమైన అనుమతులు, ప్రోత్సాహకాల కారణంగానే ఇది సాధ్యమైందని తెలిపారు.ఇదే సమయంలో... బెంగళూరుకు 120 కి.మీ, చెన్నైకి 200 కి.మీ దూరంలో వ్యూహాత్మక స్థానంలో కుప్పం ఉందని చెప్పిన నారా లోకేష్... భవిష్యత్తులో స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీలో గ్లోబల్ తయారీ కేంద్రంగా ఈ ప్రాంతం మారనుందని.. 2027 మార్చి నాటికి ఈ యూనిట్ నుంచి పూర్తిస్థాయి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

**ప్రపంచానికి దిక్సూచిగా కుప్పం!:**

మరోవైపు శనివారం కుప్పం నియోజకవర్గంలో 241 ఎకరాల్లో రూ.2,203 కోట్లతో ఏడు పరిశ్రమలకు వర్చువల్ విధానంలో సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పందించిన ఆయన.. భూసేకరణకు రైతులు సహకరించారని.. నాయకులు సమిష్టిగా పనిచేసారని అన్నారు. ప్రతి ఇంటి నుంచీ ఒక్కొక్కరు వ్యాపారవేత్తగా ఎదగాలని, అదే తన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు.

# మనం రోజూ వాడే ఈ మందులు గుండెకు చేటు చేస్తాయా...?



**సాధారణ మందులతో గుండెకు ముప్పు అని నిపుణుల హెచ్చరిక**
**నొప్పి, క్యాన్సర్, డయాబెటిస్ మందులపై అప్రమత్తత అవసరం**
**రక్తపోటు పెంచడం, గుండె కండరాలను బలహీనపరచడం వంటి దుష్ప్రభావాలు**
**జలుబు, అలర్జీలకు వాడే మందులతోనూ పెరిగే ప్రమాదం**
**ఏ మందులు వాడే ముందైనా వైద్యులను సంప్రదించడం తప్పనిసరి**
**ఓవర్-ది-కౌంటర్ మందులన్నీ సురక్షితం కాదన్న నిపుణులు**

మనం రోజూ వాడే సాధారణ మందులే మన గుండె ఆరోగ్యానికి నిశ్శబ్దంగా ముప్పు తెచ్చిపెడతాయని కార్డియాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. తలనొప్పి, జలుబు వంటి చిన్న సమస్యలకు తీసుకునే మాత్రల నుంచి దీర్ఘకాలిక వ్యాధులకు వాడే మందుల వరకు.. కొన్ని రకాలు గుండెపై తీవ్ర ప్రభావం చూపుతాయని స్పష్టం చేస్తున్నారు. నొప్పి నివారణ మాత్రలు, కొన్ని క్యాన్సర్ మందులు, స్టిమ్యులెంట్స్, పాత తరం డయాబెటిస్ మందులు, జలుబు తగ్గించే డికంజెస్టెంట్లు.. ఈ ఐదు రకాల మందులతో అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

చాలామంది వైద్యుల సలహా లేకుండానే ఓవర్-ది-కౌంటర్ మందులను సురక్షితమైనవిగా భావించి వాడుతుంటారు. అయితే, ఈ అలవాటు గుండె పనితీరును దెబ్బతీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మందులు రక్తపోటును పెంచడం, గుండె కండరాలను బలహీనపరచడం, లేదా హృదయ స్పందనలలో తేడాలకు కారణం కావచ్చని వివరిస్తున్నారు.

**గుండెను దెబ్బతీసే 5 రకాల మందులు**

1. నొప్పి నివారణ మాత్రలు : ఇబుప్రోఫెన్, నాప్రోక్సెన్ వంటి మందులను తలనొప్పి, కండరాల నొప్పులు, జ్వరం కోసం విరివిగా వాడతారు. ఇవి శరీరంలో ఉప్పు, నీటిని నిల్వ చేసి రక్తపోటును పెంచుతాయి. ఇది కొందరిలో హార్ట్ ఫెయిల్యూర్ ప్రమాదాన్ని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అధిక రక్తపోటు, గుండె సమస్యలు ఉన్నవారు వీటిని వైద్యుల పర్యవేక్షణలోనే తీసుకోవాలి.

2. కీమోథెరపీ మందులు: డాక్సోరుబిసిన్, ట్రాస్టుజుమాబ్ వంటి క్యాన్సర్ చికిత్స మందులు గుండె కండరాలను బలహీనపరిచే అవకాశం ఉంది. దీనివల్ల శరీరానికి రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యం తగ్గుతుంది. అందుకే క్యాన్సర్ చికిత్స తీసుకునేవారు క్రమం తప్పకుండా గుండె పరీక్షలు చేయించుకోవాలి.

3. స్టిమ్యులెంట్స్: ఏకాగ్రత లోపం వంటి సమస్యలకు యాంఫెటమైన్స్ వంటి స్టిమ్యులెంట్స్ వాడతారు. ఇవి హృదయ స్పందన రేటును, రక్తపోటును పెంచుతాయి. గుండె సమస్యలు ఉన్నవారిలో ఇవి అరిథ్మియా (అసాధారణ హృదయ స్పందన), గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయి.

4. కొన్ని డయాబెటిస్ మందులు: రోసిగ్లిటజోన్ వంటి పాత తరం మధుమేహ మందులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించినప్పటికీ, గుండె ఫెయిల్యూర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కొత్త మందులు గుండెకు సురక్షితమని నిపుణులు చెబుతున్నారు. అయితే, మందులు మార్చే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

5. డికంజెస్టెంట్స్: జలుబు, అలర్జీల కోసం వాడే సూడోఎఫెడ్రిన్ వంటి మందులు రక్తనాళాలను సంకోచింపజేస్తాయి. దీనివల్ల రక్తపోటు పెరిగి, హృదయ స్పందనల వేగం దెబ్బతింటుంది. అధిక రక్తపోటు ఉన్నవారు వీటికి దూరంగా ఉండటం మంచిది.

ఈ సమాచారం ప్రజలను భయపెట్టడానికి కాదని, కేవలం అవగాహన కల్పించడానికేనని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఏ మందులు వాడే ముందైనా, ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు లేదా కుటుంబ చరిత్ర ఉన్నవారు, తమ వైద్యులతో చర్చించడం చాలా ముఖ్యం. సరైన సమాచారంతో, వైద్యుల సలహాతో మందులు వాడితే నివారించదగిన ప్రమాదాల నుంచి గుండెను కాపాడుకోవచ్చని సూచిస్తున్నారు.




# బంగారమే కాదు..వెండి పై కూడా లోన్ తీసుకోవచ్చు..

## కొత్త మార్గదర్శకాలను జారీ చేసిన RBI...

మీ ఇంట్లో వెండి ఆభరణాలు లేదా నాణేలు ఉంటే అవి ఇప్పుడు డబ్బు పొందడానికి సహాయపడతాయి. అవును... నిజమే... డబ్బు అవసరమైనప్పుడు గోల్డ్ లోన్స్ లాగానే ఇప్పుడు మీరు వెండిపై లోన్ తీసుకోవచ్చు. వెండి రుణాల కోసం కొత్త మార్గదర్శకాలు 1 ఏప్రిల్ 2026 నుండి అమల్లోకి వస్తాయని ప్రకటిస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. బ్యాంకులు, ప్రైవేట్ ఆర్థిక సంస్థలు బంగారు రుణాలలాగానే వెండి ఆభరణాలు, నాణేలను తాకట్టు పెట్టి రుణాలు ఇవ్వడానికి వీలు కల్పిస్తూ %=దీ×% లోన్ నియమాలను అధికారికంగా సవరించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి అన్ని వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు, చిన్న ఆర్థిక బ్యాంకులు ఇతర సంస్థల ద్వారా కస్టమర్లు ఈ సౌకర్యాన్ని పొందవచ్చు.

ఎంత వెండిని తాకట్టు పెట్టవచ్చు: కొత్త మార్గదర్శకాల ప్రకారం, లోన్ పొందడానికి 10 కిలోల వరకు వెండి తాకట్టు పెట్టొచ్చు. ప్రస్తుతం, బంగారు రుణాల కోసం 1 కిలో వరకు బంగారాన్ని తాకట్టు పెట్టవచ్చు. 2.5 లక్షల విలువైన వెండిని తాకట్టు పెడితే దాని విలువలో 85 శాతం వరకు లోన్ పొందవచ్చు. 5 లక్షల విలువైన వెండికి లోన్-టు-వాల్యూ నిష్పత్తి 75 శాతానికి పరిమితం చేయబడుతుంది. మీరు లోన్ మొత్తం కట్టిన తర్వాత బ్యాంకులు లేదా NBFCలు తాకట్టు పెట్టిన వెండిని ఏడు రోజుల్లో మీకు తిరిగి ఇవ్వాలి. ఒకవేళ ఇవ్వకపోతే రోజుకు రూ. 5,000 జరిమానా పడుతుంది. లోన్ తీసుకొని తిరిగి కట్టకపోతే బ్యాంకు లేదా ఆర్థిక సంస్థలు మీరు తనఖా పెట్టిన వెండి లేదా వెండి ఆభరణాలను అమ్మి లోన్ మొత్తం డబ్బు రికవరీ చేసే హక్కు ఉంటుంది.

# స్పెషల్ కెమెరాతో.. ఫోన్ కి కనెక్ట్ అయ్యే ఇయర్ వ్యాక్స్ రిమూవర్



చెవిలో వ్యాక్స్ నిండిపోతే.. చాలా సమస్యలు వస్తుంటాయి. అందుకే అప్పుడప్పుడు జాగ్రత్తగా వ్యాక్స్‌ని క్లీన్ చేసుకోవాలి. అందుకోసం ఈ గాడ్జెట్ బాగా ఉపయోగపడుతుంది. దీన్ని అన్విష్ అనే కంపెనీ మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. ఈ గాడ్జెట్‌ని వైఫై ద్వారా ఆండ్రాయిడ్/ఐవోఎస్ ఫోన్‌కి కనెక్ట్ చేసుకోవచ్చు. ఈ టూల్‌కి ప్రత్యేకంగా కెమెరా కూడా ఉంటుంది. దాంతో క్లీన్ చేసేటప్పుడు చెవి లోపలి భాగాన్ని ఫోన్ డిస్‌ప్లేలో చూడొచ్చు. చెవి లోపల వ్యాక్స్ ఎక్కడుంది? ఎంత ఉంది? అనేది స్పష్టంగా కనిపిస్తుంది.

కెమెరాలో వైడ్ యాంగిల్ వ్యూ కూడా ఉంటుంది. హెచ్‌డీ వీడియో రికార్డ్ చేస్తుంది. అంతేకాదు.. ఇందులో 6 హై బ్రైట్‌నెస్ ఎల్ఈడీ లైట్లు ఉన్నాయి. వాటివల్ల ఇయర్ కెనాల్‌లోని ప్రతి మూల కనిపిస్తుంది. దీనికి ఉండే 360 డిగ్రీ స్పైరల్ డిజైన్ స్టెయిన్‌లెస్ స్టీల్ ఇయర్‌పిక్ ఇయర్‌వాక్స్‌ను సమర్థవంతంగా తొలగిస్తుంది. పెట్స్‌కి కూడా దీన్ని ఉపయోగించవచ్చు. లిథియం%-%అయాన్ బ్యాటరీతో వస్తుంది. యూఎస్‌బీ కేబుల్‌తో చార్జ్ చేసుకోవచ్చు.

**ధర: రూ. 599**

# ప్రెగ్నెన్సీ సమయంలో బరువు పెరగాలా? వద్దా? .. అమెరికా పరిశోధనల్లో ఏం తేలిందంటే..!




ప్రెగ్నెన్సీకి ముందు సన్నగా ఉన్నా... లావుగా ఉన్నా... ఆ సమయంలో కచ్చితంగా బరువు పెరుగుతారనే విషయం అందరికీ తెలిసిందే. కాకపోతే కొందరు తక్కువ, మరికొందరు ఎక్కువ బరువు పెరుగుతారు. అయితే తల్లి బరువు పెరిగితే, బిడ్డ ఎముకల పెరుగుదలకు మంచిదని జగమెరిగిన సత్యం. కాకపోతే ఆ రెండింటికీ ఎలాంటి సంబంధం లేదని ఓ అధ్యయనం తేల్చింది. పిల్లలపై తల్లి బరువు ఏ విధంగా ఉపయోగపడలేదని తేలింది.. ఇటు సాధారణ బరువు. అటు అధిక బరువు... రెండు రకాల తల్లులపైనా ఆ అధ్యయనం చేసింది అమెరికాకు చెందిన యూఎస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్, అదంతా అసత్యమని మరో పరిశోధన తేల్చింది. మొదటి పరిశోధనకు భిన్నంగా ఫలితాలను వెల్లడించింది. తల్లి బరువు పెరిగితే... బిడ్డకు డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయంటోంది. అలాగే బరువు తగ్గే ప్రయత్నాలు చేస్తే బిడ్డ ఎముకల ఆరోగ్యానికి హానికరమని కూడా చెబుతోంది ఆ రెండో అధ్యయనం. మరి ఏ అధ్యయనం కరెక్టో... ఏది తప్పో తెలియదు. ఎందుకైనా మంచిది, గర్భిణులు ఏది చేయాలన్నా డాక్టర్ పర్యవేక్షణలో చేయడమే ఉత్తమం కదా మరి..!

# శ్రీలీల.. ఎన్ని రోజులు ఇలా

ఒక హీరోయిన్ తొలి సినిమా ఫ్లాప్ అయితే.. మళ్లీ అవకాశాలు దొరకడం కష్టమే. కానీ శ్రీలీల విషయంలో మాత్రం దీనికి భిన్నంగా జరిగింది. తెలుగులో తన తొలి సినిమా 'పెళ్లి సంద-డి' డిజాస్టర్ అయినా.. అందులో తన అందచందాలు, డ్యాన్సులు యూత్‌కు బాగా నచ్చేశాయి. దీంతో



తెలుగులో శ్రీలీలకు మంచి ఛాన్సులే వచ్చాయి. అందులోనూ రెండో చిత్రం 'ధమాకా' పెద్ద హిట్టయి శ్రీలీల డ్యాన్సులకు ఇంకా మంచి పేరు రావడంతో ఆమె వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకపోయింది.కెరీర్ ఆరంభంలోనే ఏకంగా మహేష్ బాబుతో 'గుంటూరు కారం'లో జట్టు కట్టే ఛాన్స్ లభించింది. అది కాక స్కంద, భగవంత్ కేసరి లాంటి క్రేజీ ప్రాజెక్టుల్లో నటించే అవకాశం అందుకుంది శ్రీలీల. కానీ 'ధమాకా' తర్వాత కథానాయికగా ఆమెకు ఒక్కటంటే ఒక్క సక్సెస్ లేదు. పైగా ఆమె పాత్రలు రొటీన్ అయిపోతుండడం.. తన నటన తేలిపోతుండడంతో శ్రీలీల కెరీర్ డోలాయమానంలో పడేలా కనిపిస్తోంది.

ఒక్క 'భగవంత్ కేసరి'లో తప్పితే శ్రీలీల పెర్ఫామెన్సుకి ఎందులోనూ ప్రశంసలు దక్కలేదు. ఆమెవి కూరలో కరివేపాకు తరహా పాత్రలుగానే ఉంటున్నాయి. హీరోతో రొమాన్స్, కామెడీ చేయడం.. పాటల్లో డ్యాన్సులేయడం.. ఇదీ వరస. మొదట్లో క్యూట్‌గా అనిపించిన తన పాత్రలు, నటన.. తర్వాత ప్రేక్షకులకు మొనాటనస్‌గా తోస్తున్నాయి. స్కంద, ఆదికేశవ, ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్, రాబిన్‌హుడ్, జూనియర్.. ఈ సినిమాలు వేటిలోనూ తన పాత్రకు ప్రాధాన్యం లేదు. నటన గురించి చెప్పుకోవడానికేమీ లేదు. ఆ జాబితాలోకి కొత్తగా 'మాస్ జాతర' కూడా వచ్చి చేరింది. ఇందులో శ్రీలీల పాత్ర, నటన తేలిపోయాయి. అసలే రవితేజ మార్కు రొటీన్ మాస్ మసాలా సినిమా.. అందులో వీక్ క్యారెక్టర్ పడడంతో శ్రీలీల మినిమం ఇంపాక్ట్ కూడా వేయలేకపోయింది. కేవలం డ్యాన్సుల్లో మాత్రం ఆమె మెరిసింది. కానీ సరైన పాత్ర, పెర్ఫామెన్స్ లేకుండా ఎన్నాళ్లిలా పాటల్లో మెరుపులతో సరిపెడుతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సుధ కొంగర దర్శకత్వంలో రానున్న 'పరాశక్తి'లో మ్మాత్రం ఆమె కొత్తగా అనిపించే, పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్ర చేస్తున్నట్లు కనిపిస్తోంది. అదైనా ఆమె కెరీర్‌ను మారుస్తుందేమో చూడాలి.





జాన్వీ కపూర్ ఫ్యాషన్ మీరు స్టార్లను చూస్తారు

# గ్యాంగ్‌స్టర్‌గా సవాల్‌ను స్వీకరిస్తాడా?

సత్య .. గ్యాంగ్ స్టర్ .. గ్యాంగ్స్ ఆఫ్ వాసేపూర్ ..ఇంకా చాలా గ్యాంగ్ స్టర్ డ్రామాలు బాలీవుడ్ లో వచ్చాయి. ఇవన్నీ వేటికవే ప్రత్యేకం అని నిరూపించాయి. ఈ సినిమాల్లో నటీనటుల ప్రదర్శనలు పరాకాష్టలో మెప్పించాయి. అందుకే ఇప్పుడు మరోసారి గ్యాంగ్ స్టర్ డ్రామాను ఎంపిక చేసుకుంటే, దానిలో ప్రధాన పాత్రధారి కొత్తదనం, వైవిధ్యం ప్రదర్శించడంలో సత్తా చాటాల్సి ఉంటుంది. షారూఖ్ డాన్ లో అండర్ వరల్డ్ కింగ్ గా నటించి మెప్పించాడు. ప్రస్తుతం సిద్ధార్థ్ ఆనంద్ - కింగ్ - చిత్రంలో మరోసారి మాఫియా డాన్ గా నటిస్తున్నాడు.

ఇలాంటి సమయంలో ఒక నవతరం హీరో అండర్ వరల్డ్ లో ప్రవేశించే యువకుడిగా, పరిణతి చెందిన డాన్‌గా భిన్నమైన షేడ్స్ లో నటించాలంటే చాలా సవాళ్లను స్వీకరించాలి. నటనలో కొత్తదనం చూపించాలి. కథ, కథనంలో మేకర్స్ కొత్తదనం ఆవిష్కరించాలి. ముఖ్యంగా ఎమోషన్స్ ని కనెక్ట్ చేసే ఎలిమెంట్స్ ని జోడించాల్సి ఉంటుంది. ఎక్కడ ఏది సింక్ కాకపోయినా అది మిస్ ఫైర్ అవ్వడం ఖాయం.

కానీ ఇలాంటి ఒక సవాల్ ని స్వీకరించేందుకు నవతరం హీరో హర్షవర్ధన్ రాణే సిద్ధమవుతున్నాడు. అతడు ఇప్పటివరకూ రొమాంటిక్ కామెడీలతో ఆకట్టుకున్నాడు. సనమ్ తేరి కసమ్, ఏక్ దీవానే కి దీవానియాత్ చిత్రాలతో నటుడిగా తన ప్రత్యేకతను చాటుకున్నాడు రాణే. ఈ రెండు చిత్రాలు ప్రేమకథలు.. రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్ నేపథ్యంలో రక్తి కట్టించాయి. కానీ ఇప్పుడు హర్షవర్ధన్ పూర్తిగా ఒక భిన్నమైన ప్రపంచంలోకి అడుగుపెట్టాల్సి ఉంటుంది. అండర్ వరల్డ్ మాఫియా పాత్ర అతడికి పూర్తిగా కొత్త. ఇది ఒక సవాల్.

ఇది తన కెరీర్ లో ఒక సాహసంగానే చూడాలి. డాన్ పాత్రలో మునుపెన్నడూ చూడని కొత్తదనాన్ని చూపించేందుకు అతడు చాలా శ్రమించాల్సి ఉంటుంది. ఒక రొటీన్ ప్రేమికుడిగా లేదా భగ్న ప్రేమికుడిగా కనిపించినంత సులువుగా డాన్ పాత్రలోకి ఒదిగిపోవడం కుదరదు. కానీ నటుడిగా కొత్త దశకు చేరాలంటే ఇలాంటి ఒక ప్రయత్నం చేయాలి. హర్షవర్ధన్ రొటీన్ కి భిన్నంగా ఒక డాన్ గా ఎలా పరివర్తన చెందుతాడో వేచి చూడాలి. ఈ ప్రతిష్ఠాత్మక గ్యాంగ్ స్టర్ డ్రామాను బాలాజీ టెలీఫిలింస్ అధినేత్రి ఏక్తాకపూర్ నిర్మించనున్నారు. ఒక అన్ నోన్ ప్రపంచం నుంచి అండర్ వరల్డ్ లోకి ప్రవేశించే యువకుడి భావోద్వేగాలను వెండితెరపైకి తీసుకు రావాలనే ప్రయత్నమిది. ఇది ఒక రకంగా ఆర్జీవీ సత్య స్టోరి లైన్ ని పోలి ఉంటుంది. కానీ ఇప్పుడు దానికి మించి మోడ్రన్ యుగపు డాన్‌గా హర్షవర్ధన్ పరిణతి చెందిన నటనను కనబరచాల్సి ఉంటుంది. తనకు సంబంధం లేకుండానే అండర్ వరల్డ్ లో ప్రవేశించే యువకుడిగా హర్షకు నటించేందుకు ఎక్కువ స్కోప్ ఉంది. కానీ అతడు ఏం చేస్తాడో వేచి చూడా.

హర్షవర్ధన్ తదుపరి %-%సిలా%-% చిత్రంలో సాదియా ఖతీబ్, కరణ్ వీర్ మెహ్రాతో కలిసి కనిపిస్తాడు. ఆ తర్వాత ఏక్తాకపూర్ నిర్మించే గ్యాంగ్ స్టర్ డ్రామా కోసం ప్రిపేర్ అవుతాడు. భూమిక నిర్మించిన తెలుగు సినిమా తకిట తకిట నుంచి హర్షవర్ధన్ రాణే ప్రయాణం ఆసక్తికరం. అతడు బాలీవుడ్ లో పెద్ద స్టార్ గా తనను తాను ఆవిష్కరించుకునే సమయంలో ఇది అద్భుత అవకాశం.



ప్రతి లుక్‌ని ఎలా రాక్ చేయడం శ్రీముఖికి తెలుసు